

సృష్టి, స్థితి, లయములకు ఆశ్రయస్థానమై,
సర్వజీవులలో వసిస్తూ, తరతమ భేదములకతీతమై,
తెలిసినట్లనిపించి 'తెలివికి' అందనిదై,
తత్త్వవిదుల వర్ణనలకు అలవికానిదై, స్వచ్ఛమై,
కారణ, ప్రేరణలకు మూలమై, ఇహపరశ్రేయోదాయకమై,
తర్కమునకందక, బోధనకు గాక శోధనకు చిక్కునదై,
అంతమెరుగక, చివరివరకూ తోడై నిలిచే సద్గురుతత్త్వమునకు
ప్రతిబింబమైన 'గురుపాదములను' హృదయమున నిలుపుకుందుము గాక!

www gurukrupa.info | +91 83672 00045





కదలివచ్చిన కారుణ్యం

# గురుకృప

గురుపూర్ణిమ సంచిక



# శ్రుతి శిఖర సంచారి

“సర్వత్రా ఉండేటువంటి బ్రహ్మాన్ని నిదర్శనాపూర్వకంగా
నిరూపించినటువంటిది శ్రీసాయిబాబానే” అంటారు శ్రీబాబూజీ.
సర్వజీవుల్లో తానే ఉంటూ, మరోవైపు ఎదుటి వారితో సంభాషిస్తూ...
చరాచర జగత్తులోని సృష్టి, స్థితి, లయలను శాసిస్తూనే,
ఆశ్రితులై చేరిన బిడ్డల మనోకామనలను తీరుస్తూ,
అణువణువునా దర్శనమిస్తూ, బ్రహ్మాండమంతా తానే వ్యాపిస్తూ,
జడము, అజడము అయిన ప్రతీ తావునా తానే భాసిస్తూ,
వేదవేదాంత శిఖరాలపై సంచరించే విశ్వరూపునిగా వ్యక్తమవుతూ,
మహావాక్యాల వర్ణనలకు అందని మహోన్నత దివ్యత్వంగా,
“**శ్రుతి శిఖర సంచారి**” అయి ఉండి భక్తజన సముద్ధరణకై
మానవరూపం ధరించిన ‘శ్రీసాయినాథా’ మీ చరణాలకు ప్రణతులు...



# సాయిభక్తజన మనో విహారి

మానవజీవితాన్ని దుఃఖసాగరంగా భావించే ‘మెట్ట’ వేదాంతపు ‘క్షయం’ నుండి
‘శ్రీసాయి’ అనే ‘ప్రేమ మాగాణి’లో సిరులు పండించి ‘అక్షయం’గా మార్చుకునేందుకు,
జీవిత విడిదిని ‘ఆనంద సంద్రంగా’ నిలుపుకునేందుకు,
వాత్సల్య హలంతో, సద్భావనల విత్తులు జల్లి,
అనుగ్రహానురాగాల జల్లులు కురిపించి,
‘ఆనంద జీవన’ ఫలసాయాన్ని సమృద్ధిగా అందిస్తున్న నిత్యహాలికులు
**శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ.**
‘శ్రుతి శిఖర సంచారుడైన శ్రీసాయి’తత్వానికి
ఆచరణపూర్వక వ్యాఖ్యానం వారి జీవితం.
శ్రీసాయిభక్తుల తలపులలో సదా తేజోవిరాజమానమై శోభిల్లే
ఆ సద్గురునాథుని చరణాలకు నమస్సులు...



ఆ, వెళ్ళాము... గురువుగారు మాకు ఈసారి ఇంటర్వ్యూయే ఇవ్వలేదు. మాకు ఇంటర్వ్యూ అవసరమైతే గురువుగారిస్తారు. ఆయనకు తెలియదా? మీరెంతగా నన్ను చూడాలని అనుకొంటుంటారో. నిజంగా మీకంత ప్రేమ నా పట్ల ఉంటే, నాకు మీపట్ల అంత ప్రేమ ఉండదమ్మా? మిమ్మల్ని చూడాలని నాకూ ఉంటుంది. ఎందుకో ఇవ్వలేదు. గురువుగారికి తెలుసు. నాకవసరమైతే ఇస్తారు. పిలుస్తారు అంతే. పిలిచారూ, సంతోషపడాలి. పిలవకపోయినా... ఆయన దగ్గర కూర్చున్నాము, విన్నాము, వచ్చేశాము. అవి పోయాయి ఈ రోజున. వాళ్ళను పిలిచారే. మమ్మల్ని పిలవలేదు. ఇక్కడ పాయింట్ నన్ను పిలవలేదనేకంటే కూడా, వాణ్ణి పిలిచారు అనేది పెద్ద పాయింట్ అక్కడ. మెయిన్ బాధ అదన్నమాట అసలు. ఆఖరికి ఎట్లా తయారైపోయిందనంటే అదేదో కథ చెప్పినట్టుగా తయారైంది. సత్సంగాలు ఇప్పుడు చూస్తూ వుంటే, వాడికంటే మనదెప్పుడూ డబుల్ ఎక్కువ ఉండాలంతే, ఏదైనా సరే. వాడికి సత్సంగం ఇవ్వకపోయినా ఫర్లేదు. నాకివ్వలేదు కనుక వాడిక్కూడా ఇవ్వకూడదంతే. ఇవ్వకపోతే ఎవ్వరికీ ఇవ్వకూడదు. లేకపోతే ఇద్దరికీ ఇవ్వాలి. ఆ కథ తెలుసుగా మీకు? రెండు కళ్ళ సంగతి. (తెలియదు సార్), ఇద్దరు ఇట్లాగే.. తపస్సు చేశారట. ఒకరికొకరికి పోటీ అన్న మాట దాంట్లో. తపస్సు చేసిన తర్వాత, భగవంతుడు ఒకడికి ప్రత్యక్షమయ్యాడట. ఏం కావాల్రా? ఎందుకు ఇట్లా ఏడుస్తూ ఉన్నావు, ఏంటి నీ కథ? అన్నాడట. నా గురించి నాకేమీ తపన లేదు, భగవంతుడా ఆ ప్రక్కన వాడి గురించే నా ప్రాబ్లం అంతా కూడానూ.. నాకటువంటి స్వార్థాలేమీ లేవు. వాడిని ముందు అడగండి పాపం. వాడినడిగి వాడికి ఏది కావాలో, అదివ్వండి అన్నాడట. వాడికి ఏమిస్తే, దానికి డబుల్ ఇవ్వండి నాకు, అంతకంటే ఏమీ అవసరం లేదు. ఈయన వెళ్ళి వాడినడిగాడట, ఏరా, నీకేం కావాలి అన్నాడట. నా గురించి నేనేమీ ఆలోచించుకోవడం లేదు. వాడు ఏమడిగాడో చెప్పండి అన్నాడట. నువ్వు ఏమడిగితే (అది) వాడికి డబుల్ అడిగాడు, అంతకంటే ఏమీ లేదు అన్నాడట. అయితే భగవంతుడా, నాకు ఒక కన్ను తీసెయ్యండి అన్నాడట. వాడికి రెండు కళ్ళూ పోతాయి కదా, అది వీడి పాయింట్. అట్లా ఉంటుంది. ఎప్పుడూ దృష్టి ప్రక్కనవాడి మీదనే ఉంటుందన్న మాట మనకు. అందుకనే ఇందాక నేను చెప్పింది. ప్రక్కనవాడి మీద దృష్టి పెట్టకు. వాడు లేటుగా వస్తున్నాడా, ముందుగా వస్తున్నాడా, అది చేస్తున్నాడా, ఇది చేస్తున్నాడా, ఇవి మనకొద్దు. బాబా మీదనే ఫోకస్ చెయ్యండి.

**– శ్రీబాబూజీ అనుగ్రహభాషణాల నుండి**



సంపుటి : 28
సంచిక : 3

గురుపూర్ణిమ సంచిక
10 జూలై 2025






గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది. – శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



పథగామి – గురుకృప 4
సత్సంగభాషణలు – శ్రీబాబూజీ 10
గురుకృపాలహరి – గురుకృప 18
25 నాకు మాట ఇవ్వండి! – మాస్టర్ ఎం.కె.
27 ప్రాణశక్తికి పలకరింపు – హోమియో విధానము – అవగాహన నుండి

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు
GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



## పథగామి

## ఎందుకీ జీవితంలోకి వచ్చింది

మన శక్తి కన్నా చిన్న సన్నివేశాలు మన ముందుకు వస్తూ ఉంటే మనం ఎదగడానికి అవకాశమేది? ఉన్న స్థితికన్నా ఉన్నత స్థితిని పొందడానికి, ఇదివరకటికన్నా ఎదుగుదలను అనుభవించడానికి ఒక అవకాశమే ఈ మానవ జన్మ. అలాంటి అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి అన్న సంకల్పంతో ప్రకృతి ఎప్పుడూ కూడా మనకు మించిన సన్నివేశాలనే మన ముందు పెడుతుంది. ఆ సన్నివేశాలను మనం నిర్వహించాలి, అంటే మనం ఎదిగి తీరాలి. ఎదిగి తీరతాం కూడా. ప్రకృతికి కూడా కావలసిందదే కదా! మన శక్తికి మించిన సన్నివేశం ఎదురైనపుడు మనం దానిని సమస్య అంటున్నాం. ప్రకృతి అది సహజం అంటున్నది. సమస్యకాదిది సహజం అన్నది ప్రకృతి యొక్క ఉపదేశం. ఈ వాస్తవం తెలియక మనిషి బెంబేలుపడిపోతూ ఉంటాడు. ఇలాంటి వాస్తవాలను గ్రహించడానికే మన పెద్దలు '**తత్త్వజ్ఞాన**'మని పేరు పెట్టారు, "అంటే ఏమిటి? స్వభావం. ఈ సృష్టియొక్క స్వభావాన్ని గ్రహిస్తూ తదనుగుణంగా జీవనయాత్రను నిర్వహించే వారే తత్త్వవిదులు అనబడతారు. ఇటువంటి సత్యాలు తెలుస్తున్న కొద్దీ మనిషి మనస్సుకు స్థిమితం చిక్కుతుంది. స్థిమితం చిక్కిన కొద్దీ అతడు సంతోషమయమైన తన స్థితిలోనుండే సకల కార్యక్రమాలనూ నిర్వహించ గలుగుతాడు. ఇలా నిర్వహించడంలో అపారమైన నైపుణ్యాన్ని చూపినవాడే శ్రీకృష్ణుడు, అందుకే అతడు 'కర్మాచరణలో నైపుణ్యాన్ని చూపగలగటమే **'యోగమని'** ఉపదేశించాడు, **"కర్మసు కౌశలం"** అంటూ.

**<u>నలగడంగాదు - మెలగడం చేతకావాలి :</u>**

విభిన్న మనస్తత్వాలు కలిగిన మనుషుల మధ్యలో మనమున్నప్పుడు, మన జీవితం వారితో ముడిపడి ఉన్నప్పుడు, అడుగడుగునా వారితో కలసి సన్నివేశాలను నిర్వహించవలసి వచ్చినప్పుడు 'ఏమిటోనండీ! ఇన్ని రకాల మనస్తత్వాల మధ్యలో నేను నలిగిపోతున్నాను' అంటూ ఉంటాం. 'అలా నలగడం కాదు, నాలా మెలగడం నేర్చుకోండి'. అంటున్నది రామాయణంలోని సుమిత్ర.

సుమిత్రకు ఒకవైపు కౌసల్య. మరొకవైపు కైక. 'పట్టమహిషినైనప్పటికీ భర్త అంతగా నన్ను పట్టించుకోవడంలేదని కౌసల్య బాధ. 'కావాలని కట్టుకున్నాడు కదా! అటుపైన మరొకరికి ఆయనని ఎందుకు చెందనిస్తాను?' అన్నది కైక పంతం. ఈ ఇద్దరి మధ్యలో సుమిత్ర. పేరుకు తగినది. ఇద్దరితోనూ మైత్రి చేయగలిగినది. అంతేకాదు తాను ఇద్దరు బిడ్డలను కని, ఆమె బిడ్డకొకరిని,






**ఇతరులతో పోల్చుకోవడంవల్ల. మనం ఎలా నష్టపోతామో తెలిపే హాస్యకథ!**

నువ్వు సత్సంగానికి బాబా కోసం పో. వాళ్ళు ఎన్ని గంటలకు వస్తారనే దాని మీద దృష్టి నీకెందుకు? నీకేమిటి సంబంధం? బాబా దగ్గర గంటసేపు కూర్చోవాలనే ఇంటరెస్ట్ ఉండేవాళ్ళు వెళ్తారు. ప్రక్కనవాడు ఎన్ని గంటలకి వస్తున్నాడు. వాడు లాస్ట్ వస్తున్నాడా, పోతున్నాడా అనే దానిమీద దృష్టి పెట్టకండి... పచ్చిగా చెప్పాలంటే, **mind your own business**. అంతే! మన బిజినెస్ ఏమిటి? బాబా మీద ఫోకస్ చెయ్యడం. ఫోకస్ చెయ్యండి అంతే. ప్రక్కనవాడు ఎప్పుడు వస్తున్నాడు. వాడు ఏమేమి చేస్తున్నాడు... మనకెందుకు? మనకేంటి సంబంధం అసలు? ఆలోచించకండి.

మనం దాంట్లో interfere కావద్దు. ఎవరెవరు ఎక్కడ నిలబడాలి. ఎక్కడ కూర్చోవాలి. interference వద్దు. మీ దృష్టి బాబా మీద పెట్టండి. అంతే, తెలియనటువంటి complaining voice ఏర్పడుతుంది దాంట్లో, ఈ complaining ఎందుకొస్తుంది? మనం రైట్ చేస్తున్నాం. ప్రక్కన వాడు తప్పు చేస్తున్నాడు అనేటువంటి ఫీలింగ్ రావడం వల్లే కలుగుతుంది. ప్రతి ఒక్కడూ అలాగే అనుకొంటుంటాడు. నేను కరెక్టుగా చేస్తున్నాను, ప్రక్కనవాడే తప్పు చేస్తున్నాడు అని. వాడి తప్పు మీదనే బుర్రపెడుతున్నాం. ప్రక్కనవాడి లోపాలు వెతకడానికి ప్రయత్నం చేస్తున్నాం. అది బాబా ఎంత స్ట్రాంగ్‌గా తిట్టారో మీకు తెలుసు. ఆ పని మనమెందుకు చెయ్యాలి? ఆ **వరాహ**చర్య మనమెందుకు చెయ్యాలి? ప్రక్కనవాడి మీద దృష్టి పెట్టకండి. వాళ్ళేమి చేస్తున్నారో మనకొద్దు. మనం సత్సంగానికి వెళ్ళేది బాబా గురించి. బాబా మీద దృష్టి పెట్టండి. వచ్చేసెయ్యండి. అంతే.

అందరూ అలాగే చెయ్యండి. అప్పుడు ఇబ్బంది లేదు. ప్రక్కన వాణ్ణి కరెక్ట్ చెయ్యాలి అనుకొనేటప్పటికి ఇబ్బందులొస్తున్నాయి.. మనమెవరం ప్రక్కవాణ్ణి కరెక్ట్ చేసేదానికి? సత్సంగాలు మీలో పాజిటివ్ థింకింగ్‌ని పెంచుతున్నాయా. తగ్గిస్తూ పోతున్నాయా? ఒక్కసారి ఆలోచించుకోండి. చూసేదానికి సత్సంగం పట్ల ఎంతో విపరీతమైన ఆర్తి, ఆసక్తి ఉన్నట్లుగా కనిపిస్తాయి చూసేదానికి మాత్రం. ఎంత డూప్ చేస్తున్నాయో మిమ్మల్ని అవి.

గురువాక్య పాలన... మన గురుతర బాధ్యత... కావాలి గురుస్మరణ మన జీవితావశ్యకత....
గురుపూర్ణిమ మహోత్సవాలు నిర్వహించుకోవడంలో అపుడే సార్థకత...





వరాలను తన విధానం ద్వారా మానవజాతికి సాధించిపెట్టారు.

"మనిషిలోని ప్రాణశక్తే నిజమైన వైద్యుడు. బయటవున్న వైద్యుడు ఆ ప్రాణశక్తికి దోహదకారి మాత్రమే. దోహదం కలిగించాలంటే ఔషధం సూక్ష్మీకరణం చెందాలి. ఔషధం తన పదార్థతత్వాన్ని సన్యసిస్తూ గుణాత్మకంగా మేలుకొంటున్న కొలదీ అది మనిషిలోని ప్రాణశక్తికి తగిన దోహదం అందించగలదు" అని ఆయన దర్శించారు. ఔషధాన్ని అలా సూక్ష్మీకరించడానికి, పదార్థమయ స్థితి నుండి గుణాత్మకమయిన స్థితిలోనికి ఔషధాన్ని మేలుకొల్పడానికి పొటెన్సీ విధానాన్ని ఆయన కనుగొన్నారు.

రోగి ఒంటిమీద తామర కనబడితే, అల్లోపతీ వైద్యుడు దాన్ని వెంటనే అణచివేసే ప్రయత్నం చేస్తాడు. అలా అణచిపెట్టబడిన తామర ఆస్తమా రూపాన్ని ధరిస్తుంది. ఆస్తమాకు మందు వాడతారు. మళ్ళీ తామర వస్తుంది. తామరను మళ్ళీ అణచిపెడతారు. అంతులేదు. ఆ రోగి, శరీరం నుండి తప్పుకోవడమే పరిష్కారం అవుతుంది.

"తామరనే కాదు, ఏ చర్మవ్యాధినీ అణచి పెట్టకూడదు. శరీరానికి అనుభవానికి వస్తున్న ఏ ఆవేదననూ అణచి పెట్టకూడదు. ఆ వేదనల పైన, ఆ వేదనలన్నింటినీ వ్యక్తం చేస్తున్న వ్యాధి స్వరూపాన్ని గమనించగలగాలి. ఫ్యాన్ను ఆపదలచుకున్న వాడు ఫ్యాన్లో కర్ర పెట్టకూడదు. అలా పెడితే, కర్రతోపాటు అతను కూడా ముక్కలయిపోతాడు. స్విచ్ తీసివేయడం చేత కావాలి. ఆ స్విచ్ ఫ్యాన్‌కి కొంచెం దూరంగా ఉంటుందని కూడా గమనించాలి.

అల్లోపతీలో ఫ్యాన్ కర్ర పెట్టడం లాంటి మోటుపద్ధతే సర్వే సర్వత్రా కనిపించడంతో విసిగిపోయిన హానిమన్ – "నాకు దర్శనమిచ్చే ఈ కొత్త విధానం మోటుగా ఉండకూడదు. నాజూకుగా ఉండాలి" అని కోరుకున్నారు. కమ్మటిరోగాలూ, తియ్యటి మందులూ వుంటాయా? అంటూ వుంటారు చాలామంది. కమ్మటిరోగాల మాట చెప్పలేను కాని – తియ్యటి మందులను మాత్రం హానిమన్ మనకు రూపొందించి యిచ్చారు. మందు తియ్యగా ఉండడమే కాదు. ప్రయోగించే విధానం కూడా హాయిగా వుండేటట్లు చూశారు. "ఇలా నోట్లో వేసుకుంటే చాలు. తియ్యటి ఈ మాత్రలు మీ వేదనా పరంపరలను ఇట్టే తీసివేస్తాయి" అన్నారు. **–"హోమియో విధానము – అవగాహన నుండి"**





ఈమె బిడ్డకొకరిని సమదృష్టితో అప్పగించగలిగింది.

ఇది నిజంగా ఎంత విచిత్రం! ఎంత లోకోత్తరం. కౌసల్యను చూసి కైక ఈర్ష్యపడింది. కైకను చూసి కౌసల్య భయపడింది. వీరిద్దరి మధ్య సుమిత్ర నిలబడింది. నిజానికి ఆమె నిలబడింది. ఇంకెవరన్నా ఆమె స్థానంలో ఉంటే వారిద్దరి మధ్యా పడి నలిగిపోయేవారు. నలిగిపోతున్నాం బాబోయ్ అని ఆక్రోశించేవారు. కాని ఆమె నలగడానికి బదులుగా మెలగడం ఎలాగో మనకు చూపిస్తున్నది. అది మెలగడమే కాదు. వారిద్దరి మధ్యా ఆమె వెలగడం కూడా! ఇలాంటి వారిని చూస్తున్న కొద్దీ, ఆరాధిస్తున్న కొద్దీ **నలగడం అనే స్థితి నుండి మెలగడం, మెలగడం అనే స్థితినుండి వెలగడం, మనకు కూడా చేతనవుతుంది** అంటారు స్వామి. అడిగిందల్లా ఈయడు అవసరమైంది ఇస్తాడు... నేనిన్నాళ్ళనుండీ ఫలానా మంత్రం చేస్తున్నాను కాని నాకేం ఒరిగింది. నేననుకున్నది ఒక్కటి కానప్పుడు నేనింక ఆ మంత్రం ఎందుకు చేయాలి అంటూ ఉంటారు ఒక్కొక్కళ్ళు.

ఒక చిన్న ప్రశ్న. ఒక మంత్రం చేసినా, ఒక ప్రార్థన చేసినా మనకు తోచిన జపతపాదులు ఆచరించినా, ఇవన్నీ దేని కోసం? **మనం చెప్పినట్లు దేవుడు నడచుకోవడానికా? దేవుడు చెప్పినట్లు మనం నడచుకోవడానికా?** మనం చెప్పినట్లు దేవుడు నడచుకోవడానికయితే దానిని జపం, తపం అనరు. దేవుణ్ణి నస పెట్టడం అంటారు. తీరిగ్గా కూర్చొని, తొడపాశం పెడ్తూ దేవుణ్ణి సతాయించడమా ప్రార్థన అంటే? చాలాబాగుంది మన నిర్వచనం. అలాకాక దేవుడు చెప్పినట్లుగా మనం నడచుకోవడానికే ఈ పూజలూ, జపాలు అని గ్రహించగలిగినపుడు మనం అనుకున్నవి కాలేదు అన్న ఆలోచనే ఉండదు. ఆయన అనుకున్నట్లుగా మనం ఉండటానికిగాను, మనం చేసే ప్రయత్నమే ప్రార్థన! ఎప్పటికప్పుడు ఆయనతో మనకు గల శ్రుతిని సరి చూచుకుంటూ ఆయన ప్రతినిధిగా జీవించడానికి కావలసిన వెలుగును ఆయన నుండి స్వీకరించడానికే మన ప్రార్థన. ఈ సత్యాన్ని మనం ఎంతగా గమనించుకుంటే అంతగా **దైవానికి దగ్గరవుతాం.**

ఈ సందర్భంలో రవీంద్రుడు దైవాన్నుద్దేశించి ఒక మాట చెప్పాడు. "ప్రభూ! నీ వైపు చూసి, నా



విధాత ధరించిన ఈ పాదం... అపారమైన అభయానికి నిత్యరూపం...
అసలైన ప్రేమానుబంధానికి ఆధారం... అవధులు లేని ఆనందానికి రాజమార్గం...



మానసిక చాపల్యాన్ని ఆపుకోలేక ఏవేవో అడుగుతూ ఉంటాను. అందులో కొన్నింటిని నీవిస్తావు. మరి కొన్నిటిని నీవివ్వవు. ఇచ్చిన వాటి విషయంలో కన్నా ఇవ్వని వాటి విషయంలోనే నేను నీకెక్కువగా కృతజ్ఞతలు చెప్పుకోవలసి ఉంది. ఎందుకని అంటే నేను నాకు తోచింది అడుగుతాను. నీవు నాకు అవసరమైంది ఇస్తావు. నేను కోరిన వాటిలో నిజంగా నాకవసరమైన వేమిటో నీకన్నా నాకెక్కువ తెలుస్తుందా? ప్రభూ! కనుక నేనడిగినవీయనప్పుడే నిజంగా నేను నీకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకనీ, అవి నాకవసరం కావని శ్రద్ధతో గమనించి నాకివ్వనందుకు. అలా ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉంటావు నువ్వు". విన్నారా రవీంద్రుని మాటలు. సత్యాన్ని ఎంత తీయగా చెప్పాడాయన. ఎంత తీరుగా చెప్పాడు. మన పిల్లవాడే ఉంటాడు. చూసిందల్లా అడుగుతూ ఉంటాడు. అప్పుడు మనం ఏం చేస్తాం? అందులో ప్రమాదం లేనివి, వాడు ఆడుకోవడానికి పనికివచ్చేవీ వాడికిస్తాం. వాడు ఆడుకోవడానికి పనికిరానివి, ప్రమాదకరమైనవి వాడడిగినప్పుడల్లా, ఏవో కబుర్లు చెప్పి వాడిని మరిపిస్తాం. హుష్, కాకెత్తుకు పోయింది అంటాం. వాడటు చూస్తాడు, మనమిటు దాచేస్తాం. అంతేగా! వాడు ఏ రేజరో అడిగాడనుకోండి మనం గడ్డం గీసుకుంటున్నప్పుడు చూసి, మా అబ్బాయేకదా అడిగాడు అని ఇచ్చేస్తామా? దేవుడు కూడా మన విషయంలో సరిగా **'అల్లా'**గే ప్రవర్తిస్తాడు. కనుక ఈ మంత్రం చేస్తే ఏమొచ్చిందీ! ఈ ప్రార్థన చేస్తే ఏమొచ్చింది అనకండి. **మన ప్రకారం అతడు నడుచుకోవడం కాదు. అతడి ప్రకారం మనం నడచుకోవాలి.** అలా నడచుకోవడానికిగాను మనం చేస్తున్న అభ్యర్థనే మన ప్రార్థన. మంత్రాలకు చింతకాయలు రాలతాయా అనే వారితో స్వామి "చింతకాయలేమోగాని వెర్రి వేపకాయలు రాలతాయి" అన్నారు.

**పిడకలేరుకుందామా? 'దైవాన్ని' గురుతుంచుకుందామా?:** ఇదొక కొత్త లెక్క. ఆ లెక్కలు నీకు తెలియవులే అంటారు బాబా-శ్యామాతో ఓ సందర్భంలో.. "నీవు, నీవు చూచేదంతా కలిపి నేను" అన్నారు శ్రీసాయిబాబా. ఇదొక పొడుపుకథ. దీన్ని విప్పితే చిదంబర రహస్యం బయటపడుతుంది. సృష్టి అంతా పొడుపుకథలలోనే ఇమిడి ఉంది. అది మేధావులకు అందేది కాదు. ఆ భగవంతునికి సర్వ సమర్పణ చేసికొన్న వారి హృదయాలకు మాత్రమే అందేది. ఈ వింత కథను తాతగారు చాలా తరువులు ప్రత్యేకంగా చెపుతూ ఉంటారు. మనం ఈ వింత లెక్కలోని అంతరార్థాన్ని ఏమరుపాటు లేకుండా అవగాహన చేసుకోవాలి. ఒక ఊరిలో కొంతమంది నాస్తికులున్నారు. భగవంతుడు లేడని








## ప్రాణశక్తికి పలకరింపు

హోమియో వైద్యశాస్త్రాన్ని మానవజాతికి దర్శించి అందించిన జర్మనీ దేశస్థుడైన హానిమన్ మహాశయుడు మొదట పెద్ద అల్లోపతీ వైద్యుడు.. కొన్ని పదుల సంవత్సరాలపాటు అల్లోపతీ ద్వారా ప్రజలకు సేవ చేయడానికి ప్రయత్నించి తగిన ఫలితాలు కనిపించకపోవడంతో విసిగి వేసారిపోయారు ఆయన. అల్లోపతీ విధానం వైద్యులు బాగుపడడానికి పనికి వస్తున్నంతగా, రోగులు బాగుపడటానికి పనికిరావడంలేదని ఆయన అనుభవపూర్వకంగా గ్రహించారు. అల్లోపతీ ద్వారా ఎంత ప్రయత్నించినా వ్యాధిబాధలకు తాత్కాలిక ఉపశమనమే తప్ప, శాశ్వత నివారణ అన్నది కనబడకపోయేసరికి ఆయనకు పిచ్చెత్తినట్లయింది. ఈ వ్యాధి బాధలకు శాశ్వత నివారణమన్నది నిజంగా లేదా? ఉన్నా మానవుడింకా దాన్ని గ్రహించలేకపోయాడా? అని ఆయన మథనపడసాగారు. అప్పుడాయనకు అనిపించింది కదా- 'ప్రకృతిమాత కరుణామయి. తన బిడ్డలు యిలా వ్యాధి బాధలతో క్రుంగిపోవాలని, కుళ్ళిపోవాలని ఆ తల్లి కోరుకోదు. తప్పకుండా తగిన నివారణోపాయాన్ని మనకు అందిస్తుంది. అందుకొని సద్వినియోగపరచిన రోజున నిజంగా సంతోషిస్తుంది. క్రమంగా ఆయన తపన తపస్సు అయింది. హోమియో తత్త్వశాస్త్ర మూలసూత్రాలు ఆయనకు దర్శనమిచ్చాయి. తనకు లభించిన దర్శనానికి తననూ తన శరీరాన్నీ పెట్టుబడిగా సమర్పించుకుని, క్రమంగా బంధుమిత్రులు, అనుయాయులూ కలసిరాగా ఆయన తన జీవితకాలంలోనే తన దర్శనానికి సమగ్రతను సంతరించుకున్నారు. వైద్య విధానాన్ని సమగ్రంగా రూపొందించారు. ఆ విధానం తన చేతుల మీదుగానే మానవజాతికి అపూర్వమైన సత్ఫలితాలను అందిస్తూ ఉంటే - పరిపూర్ణమైన తృప్తిని అనుభవించారాయన.

మనిషికి వాడవలసిన మందును చుంచుల మీదనో, ఎలుకల మీదనో ఇతర జంతువుల మీదనో వాడి వాడి చూడడం కాదు, మనుషుల మీదనే ప్రయోగించి చూడాలి అన్నారాయన. ముందు తన శరీరాన్ని ఒక ప్రయోగశాలగా సమర్పణ చేసుకున్నారు. "వైద్యం నాజూకుగా జరగాలి. మందు వేగంగా నివారణ పనిచేయాలి. నివారణ శాశ్వతమయినది కావాలి" అన్నారాయన. ఈ మూడు



తండ్రీ! మా జీవితాలు రాగద్వేషమయమైన దుఃఖ భాండాగారాలు.... అర్థం స్ఫురించని కవనాలు....
అకస్మాత్తుగా మాకగుపడి, మా మనస్సుల్లో మువ్వలు, మువ్వలుగా అనురాగపు సవ్వళ్ళు రవళించి,
మీ బిడ్డలుగా మము మార్చుకున్న ఓ ప్రియమైన గురుదేవా! మీకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలము?



దాచుకోవడాలు పెరిగాయి. నిండుదనాన్ని కోల్పోయాం. మన సిరిసంపదలు మనకే వినియోగపడితే బాగుండును–అన్న స్వార్థస్థితికి వచ్చేశాం. జాతి పట్టాలు తప్పింది. తప్పినందుకుగాను ఇప్పుడేం జరుగుతోంది. జీవితమంతా దాచిన డబ్బు చివరకు ఏ వ్యాధిబాధలతో, లక్షలు, కోట్లుగా ఖర్చు పెట్టవలసివస్తోంది. దానధర్మాలకు ఖర్చుపెట్టలేదుగా మరి! ఆ స్థానాన్ని వ్యాధి బాధలు ఆక్రమించాయి, మేమున్నాం ఖర్చు పెట్టించేందుకని. పోనీ ఇంతా ఖర్చు పెట్టనిచ్చినందుకు బ్రతకనిస్తాయా? బ్రతుకునిస్తాయా? జమా ఖర్చుల లెక్కలు చూపించి, శేషాన్ని 'జీరో'గా చేసి, 'నాయనా, ఇక వెళ్ళిరా!' అని డిక్కీ తలుపు తెరిపిస్తాయి. ఆ డిక్కీలో ఏ హైదరాబాదు నుండో, మద్రాసు నుండో ఇంటి ముందుకు తీసుకుని వచ్చి పడుకోబెడతారు. దేనిమీద? గడ్డిమీద! జీవితంలో ఎక్కువ భాగం అది తిని సంపాదించినవారమే కదా మనం! సిరిసంపదలు తమని సద్వినియోగం చేయడం నేర్వనివారిని ఇలా ఒక ఆట పట్టించగలవు. జాగ్రత్త సుమా! సిరిసంపదలను సృష్టికీ, దైవానికీ సద్వినియోగపరచిననాడు మన జీవితం రక్తి కట్టగలదు. సిరిసంపదలను మన దృష్టికీ, మన స్వార్థ బుద్ధికీ తగిన విధంగా వినియోగపరచదలచిననాడు అవి మన జీవితాన్ని ఆటపట్టించగలవు. సోదరులారా! ఆధునికమయిన ఈ అనారోగ్యస్థితి నుండి, సనాతనమయిన దివ్యస్థితిలోనికి మళ్ళీ మనం మేలుకొనడానికే ఇంతగా నేను విడమరచి చెప్పవలసి వచ్చింది. ఎలాంటివారం, ఇప్పుడెలా అయిపోయాం? ఆలోచించండి! మళ్ళీ ఆ దివ్యస్థితిలోనికి మేల్కొనడానికి సిద్ధంగా ఉన్నామనీ, మేల్కొంటున్నామనీ, మేల్కొన్నామనీ మాస్టారి సన్నిధిలో నాకు మాటనివ్వండి! నాకు మాటనివ్వండి!

**– మాస్టర్ ఎం.కె.**

## ... అనురాగబంధం ...

నిలువెత్తు కరుణ చేతులు చాచి పిలిచిన వేళ...
హృదయం ఆకాశానికి ఎగిరిపోయింది...
దేహం నీ పాదాలకు సాగిలి పడిపోయింది గురుదేవా!
నూతో మమేకం అవుతావు.
మదిని అద్దుకున్న అనురాగాల శ్వాసవయ్యావు,
మనసు మెచ్చుకునే రాగబంధమయ్యావు.

ప్రతి అడుగుకు గమ్యమయ్యావు,
నిమిషం కూడా మరువలేని ఆలోచనవయ్యావు,
కనులు తెరిస్తే ఎదురుంటావు,
కునుకు వేస్తే కలవై చుట్టుకుంటావు,
కలము తీస్తే కవితవై పరిమళిస్తావు,
మనసు పలికే ప్రతి అక్షరానికి చిరునామా నీవేగా... గురుదేవా!





వారి నమ్మకం. నమ్మినదాన్ని చిత్తశుద్ధితో అందరికీ చెప్పడమే వారి నిత్యకృత్యం. వారి మాట కాదన్నవారి భరతం పట్టడం ఆ తరువాత పని. వాళ్ళకి ఒక శుభముహూర్తంలో తాతగారిని గూర్చి తెలిసింది. "తాతయ్య, భగవంతుడున్నాడని అంటున్నారట. అంతేకాక మన రోగాల్ని కూడ ఆ పైవాడే తగ్గిస్తాడని చెపుతారట. చాలా మంది ఆయన చుట్టూ చేరుతున్నారు. ఆయన విభూతి ఇస్తే దెయ్యాలు పోతాయట. ప్రార్థనచేస్తే జబ్బులు నయమవుతాయట. ఇదేమిటో చూడాలి." ఇలా అనుకున్న వాళ్ళు తిన్నగా తాతగారి వద్దకువచ్చి "మీరేదో వింతలు, విచిత్రాలు చేస్తున్నారట. మా వాళ్ళంతా కలిసి రేపు దేవుడున్నాడా లేదా అని తేలుస్తాం. మీరొస్తారా?" అని అడిగారు. తాతగారు "ఓ అదేకదా నాకు కావలసింది. తప్పకుండా వస్తాను. మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి, ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తాను" అన్నారు. దాంతో వాళ్ళకు మతిపోయింది. తాము అడిగిన తీరుకు, ఈ తీరులో తాతగారి నుండి జవాబు రావటం వాళ్ళకు ఆశ్చర్యం కలిగించింది. ఆ మర్నాడే సభ తీర్చారు హేతువును గూర్చి వాదించే (హేతువాదులు) వారంతా వచ్చారు. తాతగారికి ఒక కుర్చీ వేశారు. దర్జాగా తాతగారు కూర్చొని సందేశాన్ని వినిపించటానికి సిద్ధంగా ఉన్నారు. తాతగారి ప్రక్కనే కొద్దిసంఖ్యలో హేతువును నమ్మేవారు కూర్చున్నారు. తాతగారు ముందుగా ఆహ్వాన సంఘానికి కృతజ్ఞతలు చెప్పి వాళ్ళతో "బాబూ! మీరొక్కొక్కరే, మీకేమి సందేహాలున్నాయో వరసగా ఇలా దగ్గరకు వచ్చి అడగండి. నేను ముసలివాణ్ణి కదా! ఒక్కొక్కరికే సమాధానం చెప్పగలను" అని అన్నారు. అప్పుడు వారిలోనుండి ఒకాయన వచ్చి తాతగారిని "మీరు దేవుడున్నాడని అంటున్నారు కదా. ఇప్పుడు ఇక్కడ ఉన్న వాళ్ళం కాక మరోవాడు అంటే మీరంటున్న దేవుడు ఎక్కడ ఉన్నాడు? వాడు అక్కడెక్కడో ఉండి ఏం చేస్తూ ఉంటాడు? ఒకవేళ ఉంటే వాడికి ఏమని నమస్కారం పెట్టాలి?" అని అడిగారు. వెంటనే తాతగారు తడుముకోకుండా "**నువ్వు ప్రశ్న వేయడమే తప్పుగా వేశావు.** దేవుడు లేడని ఒక ప్రక్క అంటూ, ఉంటే అని సందేహిస్తున్నావు. నీ ఉద్దేశ్యంలో ఉన్నట్టా? లేనట్టా? ప్రశ్న వేయటమే తెలియనివాడివి దేవుని గూర్చి ఏమని వాదిస్తావు?"

**ఆలోచనా తీరు మారాలి :** "నేనొక ప్రశ్న వేస్తాను చెప్పు. మనం ప్రతిరోజూ అన్నం తింటున్నాం.

గురువు మన హృదయంలో పాదుకొల్పిన ప్రేమకు... మనలో పల్లవించిన ఆనందం....
అనుదిన వర్ధనమై... జీవితంలోని అణువణువు... అర్థవంతమవడమే.... ఆధ్యాత్మికత...





తిన్నది కంఠం దిగిన తరువాత, లోపలికి పోయిన అన్నం మీద నీకేమన్నా అధికారం ఉందా? లోపల ఏం జరుగుతుందో చెప్పగలవా? నువ్వు తిన్న ఆహారం సల్ఫర్, ఫాస్ఫరస్, కాల్షియం మొదలైన వాటిగా విడిపోవడానికి నీ తెలివి పనిచేస్తుందంటావా?" అని ఎదురుప్రశ్న వేశారు. "ఔనండి నిజమే మీరన్నది. ఇలా నేను ఆలోచించలేదు" అని తాతగారి వాదాన్ని అంగీకరిస్తున్నవాడిలా పలికాడు. అప్పుడు తాతగారు **"అలా ఆలోచించటం నేర్చుకో"** అన్నారు.

"ఇంకా అసలు విషయం చెబుతాను జాగ్రత్తగా విను. నువ్వు దేవుడెక్కడ ఉన్నాడు? వాడేం చేస్తూంటాడని అడిగావు. ఒక్కమాట చెబుతాను విను రాత్రి మనం పడుకున్నాక నీ తెలివివల్లే గుండె కొట్టుకుంటోందని అంటావా? అలాగైతే తెల్లవార్లు నువ్వు 'మేలు'కొనే ఉండాలి కదా! "మేలు కోరుకోవడమే మేలుకొని ఉండడం" అంటే. నిద్రే పోని (ఎప్పుడూ అందరి 'మేలుకో'రే) వారికి మేలుకొలుపు ఏమిటి, ఈ సుప్రభాతాలు ఏంటి? ఊ. అది చేస్తున్నావా నువ్వు? చెయ్యడం లేదని నీ ముఖమే చెబుతోంది (మీరెవ్వరు మందిరానికి వెళ్లినట్లు లేరే-శ్రీబాబూజీ). అయితే ఏం జరుగుతోంది? మన గుండెను మన ప్రమేయం లేకుండానే కొట్టించేవాడు ఒకడు లోపల ఉన్నాడని తెలుస్తోంది కదా! నువ్వు నిద్రలో ఉన్నా శ్వాస ఆడుతూనే ఉంది కదా! మరి ఆ పని ఎవరు చేస్తున్నారు? ఆ చేసేవాడే నీలోను, ఇక్కడ కూర్చున్న వారందరిలోను ఉన్నాడు కదా! అలాగే పక్షుల్లోను, జంతువులలోను, క్రిమికీటకాదుల్లోను ఉన్నదీ వాడే. దీనిని నువ్వు అంగీకరిస్తావా?" అని అడిగారు. "దానికేముందండి తప్పనిసరిగా అంగీకరిస్తాను. ఇంతమందిలోను నడిపిస్తూ ఉన్న శక్తి ఒకటే కదా!" అన్నారు అప్రయత్నంగా. అప్పుడు తాతగారు మరింత సావధానంగా అతనితో, "ఇక్కడికి నువ్వు అంగీకరించావు కదా! అయితే ఇక్కడ కూర్చున్నవాళ్ళం వందమందిమి అనుకో, ఈ వందమంది కలిపి ఒక యూనిట్. ఇందరిలోను పనిచేసే వాడొక్కడే కదా! అందుచేత **మనము+వాడు** అంటే **100+1=2.** అని అనుకోవచ్చు కదా!" అన్నారు. "దానికేముందండి నిక్షేపంగా అనుకోవచ్చు" అన్నారాయన. అప్పుడు తాతగారు "ఇదొక కొత్తలెక్క. మనం ప్లస్ మనలో పనిచేసేవాడు కలిపి '2' అనుకున్నాం కదా! (నీవు, నీవు చూసేదంతా కలిపి నేను.. శ్రీసాయి). అయితే మనం ఇంకో సాధన కూడా చేయాలి. మనము, మనలో పనిచేసేవాడు అని రెండుగా ఎక్కడ ఉంది? మన భావంలోనే ఉంది. ఆ భావం కూడా పోవాలి మనకు. అంటే రెండుగా ఉన్నది ఒకటి కావాలి. అందరం ఆ ఒక్కటిలోనే ఉండగలగాలి. వాడు మనలో ఉండి ఇంతపని ఏ కూలి పుచ్చుకోకుండా ఇంత సవ్యంగా చేసి





తరలివచ్చి ఆశీర్వదించిన పరమాచార్యస్వామి వారి మాతృప్రేమను ఎలా మరిచిపోగలం.
ఈ గురుపూర్ణిమ అమృత ఘడియల్లో ఆ సద్గురుచంద్రుల స్మరణ ఎన్నో జన్మల పుణ్యఫలం..
వారి చరిత్రలను 'గురుతు' చేసుకోవడం కేవలం సద్గురు ఆశీస్సుల ఫలం... **- గురుకృప**

## నాకు మాట ఇవ్వండి!

మన పెద్దలు కర్మయోగులు. నిరంతర క్రియాశీలురు. కర్మాచరణలో జీవితాలను ధన్యం చేసుకొన్నవారు. నిండుగా పనిచేసి, మెండుగా సంపాదించి, పాడిపంటలతో తులతూగినవారు. గృహాలను గృహస్థాశ్రమాలుగా దివ్యవైభవంతో వెలిగించినవారు. బంధుమిత్రులతో, అతిధి అభ్యాగతులతో గృహాలు కళకళలాడుతూ ఉండగా, నిత్యోత్సవంగా జీవితాలను గడిపినవారు. అందరితో కలిసి, బారులు తీర్చి, అన్నపానాదులను ఆ దేవుని ప్రసాదంగా, యజ్ఞశేషంగా స్వీకరిస్తూ, పునీతులయినవారు. అందుకే వారిని యజమానులన్నారు. ఈయన ఈ గృహానికి యజమాని అనేవారు. యజమాని అంటే ఏమిటి? యజ్ఞం చేసేవాడు. అనగా నాటి గృహస్థు, సృష్టియజ్ఞంలో తనపాత్రను అంత నిండుగా నిర్వహించాడు. అంతగా నిండుగా జీవించి, వయస్సుపై పడుతున్నవేళ, సంతతిని చేరబిలిచి, వారికి కావలసిన విధంగా ముట్టజెప్పి, అన్ని విధాలా వారిని తృప్తిపరిచి, సమర్థులుగా వారిని స్థిరపరచి, మిగిలిన సిరిసంపదలను లోకహిత కార్యక్రమాల కోసం నాటి గృహస్థులు వెచ్చించేవారు. వెచ్చించేవారు అనడం కన్నా అర్పించేవారు అనడం ఇంకా బాగుంటుంది. ఊరికి ఏమి కావాలో వాటిని నెలకొల్పడం కోసం, వారి చెంత మిగిలిన ధనాన్ని తృప్తిగా సమర్పణ చేసేవారు. గుడి లేకపోతే గుడి కట్టించేవారు. చెరువు లేకపోతే చెరువులు త్రవ్వించేవారు. వంతెన లేకపోతే వంతెన కట్టించేవారు. బడి లేకపోతే బడి కట్టించేవారు. ఇలా ఏమి లేకపోతే ఊరికి నిండుదనం లేదో వాటిని సమకూర్చి వారి జీవితాలను ధన్యం చేసికొన్నారు. అనగా జీవితాంతం తమ సిరిసంపదలను సద్వినియోగం చేస్తూ రావడంలో వారు తమ నేర్పరితనాన్నీ, తీర్పరితనాన్నీ వ్యక్తం చేసేవారు. సిరిసంపదలను సద్వినియోగం చేయడమనే కళ వారిచెంత నిండుగా ఉండేది.

సద్గురుదేవా! మీరు పంచిన ప్రేమలో... అనుభవాల పొదిలో.....
మీ ఆదర్శాల అవగాహనలో.... మీ తత్వ పరిశోధనలో.... అన్యచింతన పెంచుకొని
మీకు మరింత చేరువవ్వాలనే తపనను మాలో పెంపొందించండి.





కేశవులెవరో తెలియడం లేదు స్వామీ" అన్నారు. "పురంధర కేశవులు కొద్దిసేపటి ముందే కాలం చేసాడు. అతని గ్రామం వెళ్ళినపుడు నన్ను మోక్షానికై ప్రార్థించాడు. చంద్రమౌళీశ్వరుని అనుగ్రహం వల్ల మోక్షం లభిస్తుందని చెప్పాను. విష జ్వరం వచ్చినా శరీరబాధను కూడా లక్ష్య పెట్టకుండా కైవల్యానికై తపిస్తున్నాడు. అతనికింకా ఆరు జన్మలు పొందాల్సిన కర్మ ఉన్నది. ఎలాగోలా మోక్షం కలగాలని ప్రార్థిస్తూ జపం చేస్తున్నాను, పురంధర కేశవులు శుద్ధాత్మ" అంటూ మఠం వైపు సాగిపోయారు స్వామి.

**స్వామివారు ప్రార్థించాక కైవల్యం రాకుండా ఉంటుందా? ఇది 'కంచి'కథ–తల్లి 'కామాక్షి' స్వామివారి రూపంలో వర్షిస్తున్న వాత్సల్యసుధ... 'భక్తుడికి' 'నడయాడిన దైవానికి' మధ్య సాగిన 'అమ్మ' ప్రేమగాథ.... మా గురుదేవులు తరచూ చెప్పే 'సాధువు' కథను గుర్తుకు తెచ్చే అన్వేషణా 'బోధ'.**

కదలివచ్చిన కారుణ్య స్వరూపం గురువు, ఆశ్రయించుకుని తగ్గించుకోవచ్చు జన్మజన్మల బరువు, సర్వజీవులకు సాంత్వన చేకూర్చే అనురాగ కల్పతరువు. పరమాచార్య స్వామివారు ఏ ధర్మంలో చరించే వారికైనా ఆదర్శమే, ఏ ఆశ్రమంలో ఉన్న వారికైనా దారిని చూపే దిక్సూచియే, ఏ మంచి కార్యక్రమం చేయాలన్న తలంపుకైనా స్ఫూర్తిప్రదాతలే, ఏ ఒక్క సందర్భంలోనైనా 'మంచి'ని తలపెట్టి ఇబ్బందుల నెదుర్కొంటుంటే మనగల స్థైర్యాన్నిచ్చే ఆదర్శస్వరూపమే... ఎంత ఆలోచించినా అంతుపట్టని మాధవత్వానికి మానవ స్వరూపం వారు. "మాధవుడెవరో తెలిస్తే కదా మనం చేసే మానవసేవ మాధవసేవ అవుతుంది" అంటారు మా గురుదేవులు శ్రీబాబూజీ! సర్వజీవులలో వసించే తత్త్వమే వాసుదేవ తత్త్వమని ఆచరించి చూపిన స్వామివారికి ప్రతీ జీవి వాసుదేవుడే! ప్రతీ క్షణమూ శ్రేయోదీపికే, ప్రతీ పదము భగవత్ సాన్నిధ్యమే. 'పీఠాధిపతి' అనే విధి నిషేధాల చట్రాల పరిధిలో ఓ వంక ధర్మపాలన చేస్తూనే జగత్తు చూసిన అతి అరుదైన "సంపూర్ణ మానవతా సౌరభాన్ని" వెదజల్లిన మహాపురుషుల కోవలోనికి వస్తారు శ్రీచంద్రశేఖర సరస్వతీ స్వామివారు.

ఎనభై ఏడు సంవత్సరాల వారి పీఠ పరంపరాకాలంలో అనుక్షణమూ విరబూసింది మానవతా సౌరభమే, ధర్మాచరణమే, లీలావినోదమే, భగవంతుని ఉనికికి ప్రతిరూపమే. వారి లీలా వినోదాల గురించి చెప్పుకుంటుంటే 'అక్షరాలు' ఆనంద డోలికల తేలియాడుతాయి. 'పదాలు' పరవశంతో ప్రేమను కురిపిస్తాయి. వారిది పరమప్రేమ. భగవంతుని పొందాలన్న ఆకాంక్షతో, ఆశయంతో 'తపోమయమైన' జీవితాన్ని గడుపుతున్న నాటి 'యువ కిశోరుడైన' మా గురుదేవులను ప్రత్యేకంగా





పెడుతున్నాడు కదా! మరి వాడికెప్పుడైనా నువ్వు థాంక్స్ చెప్పావా?" అని అడిగారు. వెంటనే అతను "లేదండి, తప్పనిసరిగా థాంక్స్ చెప్పాలి" అన్నాడు. అప్పుడు తాతగారు "మాకందరికీ సరిగా ఇదే (సా॥ 6 గంటలకు) సమయానికి అతనికి కృతజ్ఞతలు తెలిపే అలవాటు ఉంది. (ప్రార్ధన అంటే దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవడం. దీన్ని నియమంగా, క్రమం తప్పకుండా చేసుకోవడం). ఇలా చెప్పడానికి మీలో ఎవరికైనా అభ్యంతరం ఉందా?" అని అడిగారు. ఏమీ అనలేక అందరూ మౌనంగా ఉండిపోయారు. ఆ తరువాత తాతగారు ప్రార్ధన చేశారు. చిత్రం ఏమిటంటే ప్రార్ధన అయిన తరువాత వారంతా తాతగారి వద్దకువచ్చి ఒక్కొక్కరి బాధలు చెప్పుకొని విభూతి తీసుకుని వెళ్ళారు. ఏమీ తెలియనట్లుండి వాళ్ళ చేతే అన్నీ తనకు తెలుసును అని అనిపించగల దిట్టలు గురువులు.

**దేవుడు లేడంటావా! :**

ఈ రోజుల్లో దేవుడు లేడనటం ఒక ఫ్యాషన్ అయి పోయింది. తెలియక కొంతమంది, తెలుసుండి కొంతమంది ఇలా అనటం పరిపాటి అయింది. దేవుడు ఉన్నాడంటే పదిమంది ఏమనుకుంటారో అని అభిమానపడేవారు కొందరున్నారు. లోపల భక్తి ఉండి కూడా బయటకు భగవన్నామ జపం చేస్తే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని మొగమాటపడేవారు ఇంకొందరున్నారు. అసలు దేవుడే లేడు, అంతా బూటకం అని పదిమందినీ బెదరగొట్టేవారు మరికొందరున్నారు. ఎవరు ఏమనుకున్నా ఈ సృష్టి నిరంతరం దాని ప్రణాళికననుసరించి సాగిపోతూ ఉంటుంది.

ఒకసారి ఒక నాస్తికుడు తాతగారి దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు "దేవుడున్నాడన్నా, దేవునికి దణ్ణం పెట్టినా మన ఆత్మగౌరవం పోతుంది. మన వ్యక్తిత్వం కోల్పోతాము. మనకంటే గొప్పవాడు ఒకడు ఉన్నాడనుకోవడం ఆత్మవంచన అవుతుంది." ఆ నాస్తికునితో తాతగారు "నువ్వు చెప్పినవన్నీ ముందు నీకసలు ఉన్నాయా? ఆత్మగౌరవం ఉన్న వాడు ఇలా పలకడు. చూడూ... నీలాగే గాలి, నీరు, నిప్పు తమ వ్యక్తిత్వం పోతుందని అనుకుని నీలోకి రావటం మానేశాయనుకో, అప్పుడు నీ (సం) గతి ఏమిటి? పంచభూతాలకు ఆత్మగౌరవం లేకనా నీలో ఉంటున్నాయి? నువ్వు అంతటి


బాబా సృజించిన కమనీయ కవనానికి... శ్రీబాబూజీ అందించిన అపురూప వ్యాఖ్యానం...
సాయిపథమనే ఆనందజీవనం...



వ్యక్తిత్వం కలిగిన వాడవైతే నువ్వు ఎవ్వరిమీదా ఆధారపడకూడదు. అందువల్ల గాలి పీల్చడం మానేయాలి. అన్నం తినడం మానేయాలి. అలా చేయగలవా? బోడి నీ వ్యక్తిత్వం ఎంతరా? నువ్వు గాలికి దాసుడివి... అగ్నికి దాసుడివి... నీటికి దాసుడివి... అసలు నీ శరీరం మట్టిలోంచి వచ్చింది. అది తెలుసా? ఆ మట్టికి దాసుడివి. ఈ కంటికి కనిపించే సమస్తానికి నువ్వు దాసుడివి. అంతదాకా ఎందుకు? నీ ప్రజ్ఞతో ఒక్క వెంట్రుకను మొలిపించు చూద్దాం..వెంట్రుక ముక్కకు సరిపోవు. నీకు భగవంతుడిని తలచుకుంటే ఆత్మగౌరవం పోతుందా? నీ పొగరెంత? నువ్వెంత?...” అని నిష్కర్షగా గుక్క తిప్పుకోకుండా వాడికంటే పౌరుషంగా పలికారు.

ఆ నాస్తికుడు ఆశ్చర్యపోయాడు. “తాతగారూ! నేను ఎప్పుడూ ఇలా ఆలోచించలేదండీ... నాకు చాలా నచ్చింది” అని వెళ్ళిపోయాడు ఆ నాస్తికుడు. నిజమే మరి, అనుక్షణం పంచభూతాల మీద ఆధారపడి, వాటిని గౌరవించడం మానేసి, వాటిని తలచుకుంటేనే ఆత్మగౌరవానికి భంగం అంటే ఎంత పొరబాటు. ఈ పంచభూతాలకే అధిపతియైన ఆ భగవంతునిపై మనకు ఇంకెంత గౌరవం ఉండాలి. ఇది తెలియటానికే తాతగారు అంత ఘాటుగా పలికారు.(హేమాద్రిపంత్ వృత్తాంతం.. వాడాలో గురువు అవసరం గూర్చిన చర్చ, వ్యక్తిత్వం గురించి గురువుగారి మాటలు.. సాయి దీవెన..160-161)

**- సంకలనం : గురుకృప**

## పూజ్య శ్రీసాయినాధుని శరత్‌బాబూజీ సత్సంగభాషణలు

### 22 జనవరి 2004, శిరిడీ

**భక్తుడు:** ‘సత్సంగం’ అంటే ఏమిటి? సత్సంగానికి ఎందుకు వెళ్ళాలి అనే దాని గురించి కొంచెం తెలియజేస్తారా? సత్సంగం అనేదానికి పూర్తిగా డెఫినిషన్ తెలియదు సార్!

**గురువుగారు:** నేను ‘సత్సంగం’ గురించి ఏమి వ్రాసున్నానో చదివావా?

**భక్తుడు:** ఆ..., చదివాను సార్.

**గురువుగారు:** ఊఁ, మరి చెప్పు.

**భక్తుడు:** దుఃఖహేతువులైన...

**గురువుగారు:** దుఃఖహేతువులైన... నువ్వు ఎందుకు పోవాలనుకుంటున్నావు సత్సంగానికి? ఇప్పటివరకు సత్సంగానికి ఎందుకు పోతున్నావో చెప్పు. నేను చెప్తాను.

**భక్తుడు:** మా అవసరాలు తీరుతాయనో, కష్టాలు తీరుతాయనో అనుకుంటున్నాను. మెయిన్‌గా





అడగమన్నారు. తనకు రెండు కోర్కెలున్నాయని - ఒకటి ఇప్పుడు కోరుకుంటానని, రెండవది స్వామి వారు అక్కడి నుండి పయనమయ్యే సమయాన వేడుకుంటానని వెక్కి వెక్కి ఏడ్చుకుంటూ చెప్పాడు.

స్వామివారు పురంధరుడిని బుజ్జగించి నీ కోరికేమిటో చెప్పమన్నారు. “స్వామీ! మా నాన్న నాకు నేర్పిన పురంధర, త్యాగరాజ కృతులు మీ చెంత పాడాలని ఉంది. నేను ఆవులను మేపుకుంటూ ఒక్కడినే పాడుకోవడం అలవాటు. మీ ఎదురుగా పాడాలని ఉంది” అని వేడుకున్నాడు. స్వామి వారికి ఆ కోరిక ఎంతో సంతోషమయ్యింది. “నేనే కాదు మేమందరమూ వింటాం. నేను ఉన్నన్ని రోజులూ సాయంత్రం మూడు గంటలకి వచ్చి పాడు. అంతేనా! అమ్మవారు, అయ్యవారు (చంద్రమౌళీశ్వర, త్రిపురసుందరీ దేవి) కూడా విని నిన్ను అనుగ్రహిస్తారు. సరే “రెండో కోరిక” అంటే, మీరు వెళ్ళే రోజున అడుగుతానన్నాడు పురంధర కేశవులు. స్వామివారి మెడలోని తులసి మాలను కూడా అనుగ్రహించారు. ఇరవై ఒక్క రోజులు ఈశ్వరునితో పాటు, నడయాడిన ఈశ్వరుడు కూడా పురంధరుని ప్రేమగాత్రంలో తడిసి ముద్దయ్యేవారు. వెళ్ళే రోజున వెక్కి వెక్కి ఏడుస్తున్న పురంధరుని సముదాయించి “పురంధరా! నీకు ఉన్న భక్తి విశ్వాసాలకు నీకు తప్పక ఉన్నతి లభిస్తుంది. ఇంకో కోరిక వెళ్ళేటప్పుడు చెబుతానన్నావే! అదేమిటి” అని అడిగారు. ఏడుస్తూ, ఎక్కిళ్లను ఆపుకుంటూ “స్వామీ! మా నాన్న దైవాన్ని చిన్న చిన్న లౌకికమైన విషయాలు అడగగూడదు. జన్మ అంటే దుఃఖం కనుక మరుజన్మ లేకుండా మోక్షాన్ని కోరుకోవాలి. అందుకు సత్యం, ధర్మంతో జీవించాలి. మహాత్ములను కోరవలసింది మోక్షమే అని చెప్పాడు. స్వామీ! మా నాన్న చెప్పిన మహాత్ముడివి నువ్వే! నువ్వే నాకు మోక్షాన్నివ్వాలి” అని బావురుమన్నాడు.

పన్నెండేళ్ళ బాలుడు మాట్లాడిన ఆ మాటలకు స్వామి అబ్బురపడ్డారు. ఆ ఊరి జమీందారును పిలిచి “పురంధరుని విషయంలో ఏం జరిగినా మఠానికి టెలిగ్రాము పంపమని” ఆదేశించారు. చాలా కాలం గడిచిపోయింది. కంచిలో ఒక రోజు మఠం నుండి హఠాత్తుగా బయలుదేరిన స్వామి వారు కామాక్షి గుడిలోని కొలనులో స్నానం చేసి గంటసేపు జపం చేసారు. మళ్ళీ స్నానం, మళ్ళీ జపం.. ఇలా సాయంత్రం ఆరుగంటల దాకా ఎనిమిదిసార్లు స్నానం చేసారు. చివరిసారిగా స్నానం చేసి మెట్లు ఎక్కుతున్నప్పుడు మఠం నుండి టెలిగ్రాం పట్టుకుని వచ్చాడు అంతేవాసి. “కర్నూలు నుండి టెలిగ్రాం వచ్చింది. పురంధర కేశవుల ఆరోగ్యం విషమంగా ఉంది అని. ఈ పురంధర



స్నేహితుడు తారసపడ్డాడు. దగ్గరలో ఉన్న హోటల్‌లో భోజనం పెట్టించాడతను. తృప్తిగా తిన్న తర్వాత కుటుంబం గురించి అడిగిన తన స్నేహితునితో కష్ట, సుఖాలన్నీ చెప్పుకున్నాడు. తన స్నేహితుడిని ఓదార్చడమే కాక, ధన సహాయం చేసి ఆదుకుంటానని మాట ఇచ్చాడు అతడు. అంతటితో ఆగక మళ్ళీ ఉద్యోగం పొంది స్వామివారి కృపకు పాత్రుడయి జీవిత పర్యంతం తన కుటుంబ ప్రగతిలో స్వామివారి అనుగ్రహాన్ని అనునిత్యం దర్శించుకున్నాడు.

**మరణానికెక్కడిది చోటు.. ఎంతటిదైనా తొలగును కదా కలవరపాటు.**

కాలడి శంకరులే కామకోటి శంకరులై విలసిల్లారని స్వామివారి నెరిగిన పెద్దల మాట. 1935 సం॥ కాశీయాత్ర సమయంలో కర్నూలు దగ్గర్లో శ్రీశైలం వైపుగా పయనమవుతూ ఒక చోట బస చేయవలసి ఉంది. కానీ మధ్యలోనే ఒక గ్రామ ప్రజలంతా పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతించి వారి ఊరు మనోహరంగా ఉంటుందని, స్వామివారు ఆ ఊరిని పావనం చేయాలని వేడుకున్నారు. వారి ప్రేమకు రెండు రోజులు ఉంటానన్న స్వామివారు కొన్ని రోజులు అక్కడుండి పోయారు. అయితే చంద్రమౌళీశ్వర సేవకు వలసిన బిల్వదళాలు ఎవరికీ ఎలా ఉంటాయో తెలియదు, ఆ చెట్లు ఎక్కడ ఉన్నాయో ఎవరు ఎరుగరు. పూజా నైర్మల్యంలో మిగిలి పోయిన వాటిని చూపిస్తే ప్రయత్నం జరిగింది, ఫలితం లేదు. స్వామివారు పూజకు ఉపక్రమించిన సమయానికి ఎలా వచ్చాయో తెలియదు, అక్కడ ఒక తట్టలో బిల్వదళాలు ఏర్పాటయ్యాయి. ఎవరు తెచ్చారో తెలియదు. బిల్వదళాలు దొరకకపోతే స్వామివారు తర్వాత విడిదికి వెళ్ళిపోతారని భయపడ్డ గ్రామ ప్రజలు సంతోషపడ్డారు. నవనవలాడుతూ మూడు ఆకులతో ఉన్న ఆ దళాలను చూసి స్వామివారు “బిల్వదళాలు దొరకవన్నారు. ఎక్కడి నుండి వచ్చాయని” వాకబు చేసారు. ఎవరు తెస్తున్నారో తెలియకుండానే మూడు రోజులు గడిచిపోయాయి. నాల్గవరోజు మొత్తానికి ఆ బిల్వదళాలను అక్కడ తెచ్చి పెడుతున్న గ్రామీణుడిని గుర్తించి స్వామివారి దర్శనభాగ్యం కల్గించారు శ్రీకార్యం. స్వామివారు అతని భాషను గుర్తించి తమిళుడని గుర్తించి పలకరించారు. మధురై దగ్గర్లోని గ్రామానికి చెందిన అతనికి తల్లి రెండేళ్ళ వయసులో పరమపదిస్తే, తండ్రి అన్నీ అయి పెంచి, ఎంతో ‘భక్తి’ని పంచి, కాలంచేసాడు. ఇక్కడ జమీన్‌లో పశువుల కాపరిగా ఉంటూ జీవితం సాగిస్తున్నాడు. పేరు ‘పురంధర కేశవులు’. పరిప్రశ్నల్లో తెలిసింది ఏమంటే తాను ‘గొల్ల’వాడు కనుక బిల్వదళాలను స్వీకరిస్తారో లేదోనని అక్కడ తట్టను పెట్టి వెళ్లిపోతున్నాడని. స్వామి ఎంతో ఆప్యాయంగా, వాత్సల్యంగా పలకరించి ఏం కావాలో





నేనైతే మా కోరికలు తీరుతాయి అనే ఒక కాన్సెప్ట్‌లో ఉన్నాను. మిగతా వాళ్ళకంటే అది కాదు కదా సార్! బాబాకు దగ్గరవ్వాలని...

**గురువుగారు:** నేను తీరవు అని చెప్తాను, రావా?

**భక్తుడు:** వస్తాను సార్. అంటే మేము యూత్ అంతా కలిసి సత్సంగం చేసుకోమన్నారట కదా! మాకు కరెక్ట్‌గా దానికి సంబంధించి...

**గురువుగారు:** సమస్యలు, కష్టాలు, కోరికలు... అవి అందరికీ ఉంటాయి. అంతేగానీ మీకుండే కష్టాలు పెద్ద కష్టాలేమీ కాదు. ఎవ్వరూ కష్టాలు తీర్చుకోవడానికి సత్సంగానికి రాకండి. ఎందుకో ఒకరిని చూసినప్పుడు మన మనసులో ఒక ప్రేమ పుడుతుంది. ఆయన దగ్గర కూర్చొన్నా, ఆయన గురించి ఆలోచించినా మనసుకు తెలియనటువంటి ఒక ఆనందం కలుగుతుంది. అది ఎందుకొస్తోందో తెలీదు. కష్టాలు తీరుతున్నాయి కనుక వస్తుందా, ఇంకోదానివల్ల వస్తుందా, ఇంకోదానివల్ల వస్తుందా తెలియదు. మనకు తెలియదు కనుక, ఏదో కష్టాలు తీరుతాయి కనుక మనం వస్తున్నామని అనుకుంటాం. ఏదో తెలియనటువంటి ఒక ఆనందం, ఒక భద్రత, నా జీవితాన్ని ఆయన చూసుకుంటారు... ఎందుకు చూసుకుంటారో తెలీదు, మనలో ఏం క్వాలిఫికేషన్ ఉందని చూసుకుంటారో తెలీదు. కానీ ఏదో తెలియనటువంటి ఒక భద్రత – ఈయనే చూసుకుంటాడు మనల్ని అని! దాని ద్వారా ప్రేమ కలుగుతుంది. ఆయన గురించి ఎక్కువ వినాలి, ఆయన గురించి ఇంకా తెలుసుకోవాలి, ఆయనకిష్టమైన రకంగా ఉండాలి అనే ఒక తపన బయలుదేరుతుంది లోపల. ఈ తపనకి ప్రతిరూపంగానే కొద్దో, గొప్పో రకరకాల డిగ్రీస్‌తో మీరందరూ సత్సంగానికి వస్తారు. అవునా, కాదా? ఒకసారి ఆలోచించుకోండి! సత్సంగానికి పునాది ఏమిటి అనంటే, ‘ప్రేమ’. ఇందుకు, అందుకు అని కాదు. ప్రేమ పుట్టేటువంటిది వ్యాపారం కాదు. మీరు నా దగ్గరకొచ్చి ఊదీ తీసుకుంటే మీ కష్టాలు తీరుస్తాను, మీకు ఉద్యోగం ఇస్తాను... అవి ఎటూ తీరుస్తాను. మీరు సత్సంగానికి వస్తున్నారని కాదు, మీరక్కడ కూర్చొని భజన చేస్తున్నారని కాదు, ఇటు కూర్చొని ఇట్లా కాళ్ళు పడుతున్నారనీ కాదు. అది నాకు మీమీద ఉండే ప్రేమకు చిహ్నం, చూసుకోవడమనేది. కానీ



ఆశ్రిత ప్రమోదమ్మైన... ఆ శ్రీ పాదాల చెంత కాసింత చోటునివ్వండి....
ఏ లోటూ లేని ఆనందాన్ని... ఆశీ ప్రసాదంగా ఇవ్వండి....





ఏదో ఒక మిష కావాలి మనసుకి. అందుకని మీరొచ్చి నన్నడుగుతుంటారు. అడగండి, తప్పేమీ లేదు. కానీ ఇవి కాదు కారణాలు. ఇవి కారణాలున్నంతవరకూ వ్యాపారమవుతుంది. నువ్వు హోటల్‌కి పోయి... ఆకలైంది. హోటల్‌కి పోతావు, డబ్బులిస్తావు, భోంచేస్తావు. హోటల్‌కి ఎందుకు పోయావు అంటే టిఫిన్ తినడానికన్నట్టుగా, సత్సంగానికి ఎందుకు పోతున్నాం అనంటే మా పనులవుతాయి కనుక! అందుకు పోతున్నారా? 'ప్రేమ'. అది ఎందుకు, ఏమిటో తెలీదు. దాన్ని వ్యక్తం చేయలేం మనం. వ్యక్తం చేయలేం కనుక, ఎప్పుడూ ఏదో ఒక వ్యక్తీకరణ కోరుతుంటుంది మనసు. ప్రేమను వ్యక్తీకరించకుండా ఉండలేదు కదా మనసు. కాబట్టి ఏదో ఒక కారణం కావాలి. కాబట్టి రకరకాల కారణాలు చెప్తాం. సత్యం తెలుసుకొనేదానికి, బాబా తత్వాన్ని తెలుసుకొనేదానికి, అన్ని జీవుల్లోనూ ఉండేటువంటి బాబాను దర్శించడానికి! నిజంగా మీకది కావాలా? సత్యం మీద మీకంత ఇంట్రెస్ట్ ఉందా? నాకు తెలీదు ఆ విషయం. ఇవన్నీ మనసుకు తోచేటువంటి ఊహలన్నమాట. నిజానికి చెప్పాలంటే (మనకు) కావాల్సింది ప్రేమ. కానీ ఇది అలాగే బలపడదు. రెండో పార్ట్ ఉంది చూశావా, నేను చెప్పానే... మనం ఎవరినైతే ప్రేమిస్తున్నామో... నన్నే మీరు ప్రేమిస్తున్నారనుకోండి. నాకెట్లా ఇష్టముంటే అట్లా ఉండటం. దాన్ని తెలుసుకోవాలి, ఎట్లా ఇష్టమో అని! దాని ప్రకారంగా ఉండగలిగితే ఆ రోజు ఇంకా వ్యక్తమవుతుంది, ఈ ప్రేమ అంతటితో ఆగకూడదది. అలా అయితే, కొంతకాలం పోయేటప్పటికి వాడిపోతుంది. వేరే వేరే కారణాలు, జీవితంలో వేరే వేరే సంఘటనలతో దుఃఖమైపోతుంది. అట్లా కాకుండా ఎట్లా మనం పట్టుకొని, మనం దాన్ని ఇంకా ఇంకా ఎక్కువ ఎట్లా పొందాలి? మనం ఇంకా ప్రేమను ఎట్లా వ్యక్తం చేయాలి? మనకొచ్చేటువంటి ప్రేమను ఎట్లా ఇంకా పూర్తిగా అనుభవించాలి?

నేను ఫుల్‌గా చికెన్, మటన్, ప్రాన్స్ అన్నీ పెట్టి ఒక పెద్ద డిన్నర్ ఏర్పాటు చేశాను. పెట్టాను, డైనింగ్ టేబుల్ మీద అన్నీ ఉన్నాయి. తినగలిగే శక్తి మీకుండొద్దూ? నేను ప్రేమతోనే పెట్టాను. మీరు ప్రేమతోనే తినడానికి కూర్చున్నారు. ప్రేమ బాగానే ఉంది. మరి అరాయించుకునే శక్తి? కాబట్టి అరాయించుకునే శక్తి కూడా కావాలి. ఆ అరాయించుకునే శక్తిని సంపాదించుకునే ప్రాసెస్సే మనం సత్సంగ... (Audio unclear). దీనివల్ల డైనింగ్ టేబుల్ మీదకి పదార్థాలూ రావు, దానివల్ల డైనింగ్ టేబుల్ ముందు మీరు కూర్చోరు. ఇవి మిషలు మాత్రమే. ఇంకా ఎక్కువ ఎట్లా అనుభవించాలి?





ద్వారా తెలిసిందేమంటే 'క్యాషియర్' పని చేస్తున్న అతను, డబ్బు దొంగిలించడం వల్ల తాత్కాలికంగా తొలగించబడ్డాడని. ఆ రోజు సాయంత్రమే స్వామివారు చంద్రమౌళీశ్వర సహితంగా ఆ గ్రామానికి పయనమయ్యారు, శ్రీకార్యం వద్దని వేడుకున్నా! రాత్రికి రాత్రే ఆ కుగ్రామం సందడిగా మారిపోయింది. ఇక స్వామివారు అతని ఇంటి ఎదురుగానే కూర్చొన్నారు, ధర్మస్వరూపులు కదా! ఇంటిలోకి వెళ్ళకుండానే! చివరకు మూడో రోజున స్వామివారి పాదాల మీద పడ్డాడు తప్పు తెలుసుకొని పశ్చాత్తాపంతో. అవి నలభయ్యవ దశకంలో రోజులు. అతను కాజేసిన అయిదువేల రూపాయిలు బ్యాంకుకి మఠం నుండే కట్టించారు. ఒక్క మాట కూడా అనలేదు అతనిని. తిరుచురాపల్లిలో జరిగిన ఉపాధ్యాయ పరిషత్తు సమావేశంలో స్వామివారు అనుగ్రహభాషణం చేయడం, అక్కడి వారికి చెప్పి డిగ్రీ పట్టా ఉన్న అతనికి ఉపాధ్యాయునిగా ఉద్యోగమిప్పించి ఆదుకున్నారు. అప్పుడప్పుడూ దర్శనం కోసం వచ్చి ఆశీస్సులు పొందే అతనిని ఏనాడూ ఒక్క మాట కూడా అనలేదు ఆ కరుణాలవాలుడైన సద్గురునాథుడు. **మూర్తీభవించిన కరుణకు సాకార రూపం పరమాచార్యస్వామి. దోచుకునే అవకాశం లేని ఉద్యోగం – పంచుకొనే విద్యతో అందించే పరమార్థం.**

మహాత్ముడు మనిషికి సాయం చేయకుండా ఉండలేడు. నిజానికి వారి నీడ మాత్రం చాలు కష్టాల జాడకు దూరమవ్వడానికి. స్వామివారు ఒక కుగ్రామంలో విడిది చేస్తున్నారు. స్వామివారు ఎవరని గానీ, వారి గొప్పతనం గురించి గానీ ఏమీ తెలియని ఒక కడు బీదవాడు. వారి సన్నిధికి రోజూ వస్తుండేవాడు, కనీసం కడుపు నిండుతుందని. ఆ సమయమైతే కడుపు నిండింది కానీ, బీదరికం మాత్రం వెన్నాడుతూనే ఉంది. అయిదుగురు కుటుంబసభ్యులతో సంసారం సాగించలేని ఆ దీనుడు చివరకు ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాడు. ఇక చివరగా కంచి వెళ్ళి స్వామి దర్శనం చేసుకుందామని వారి సన్నిధి చేరాడు. దర్శనం అనంతరం స్వామివారు అడిగారు "నీ తదుపరి కార్యక్రమం ఏమిటి" అని. "నేను నా స్వస్థానానికి చేరుకోవాలి" అని చెప్పాడు అతను. "సరే! నువ్వు వెళ్ళడానికి బస్సుకు సరిపడా చార్జీలు శ్రీకార్యం నీకు ఇస్తాడు – పారిస్ కార్నర్‌కు వెళ్ళి వెల్లూరు వెళ్ళు" అని చెప్పారు. అక్కడ అంతేవాసులకు ఏమీ అర్థం కాలేదు. కంచి నుండి వెల్లూరుకు వెళ్ళడానికి మద్రాసు వెళ్ళమంటున్నారు స్వామి! అతను ఏమీ మాట్లాడకుండా చార్జీలకు సరిపడా డబ్బులు తీసుకుని పారిస్ కార్నర్ బస్సెక్కాడు. పారిస్ కార్నర్‌లో బస్సు దిగే వేళకు తన చిన్నప్పటి



స్వామివారు తెలియని వారెవ్వరు! వచ్చి చేతులు కట్టుకొని నిలబడ్డాడు సహోద్యోగి. "నువ్వు మీ దగ్గర్లోని పోలీసు స్టేషనుకు వెళ్ళి అక్కడి రక్షక భటుడిని అనధికారికంగా వచ్చి ఈ గుర్రం పందాలాడే అతనితో "మీ కార్యాలయంలో లెక్కలలో అవకతవకలకు పాల్పడినందుకు నిన్ను అరెస్టు చేయడానికి ఉత్తర్వులున్నాయని" చెప్పమని, నేను (పరమాచార్యస్వామి) అలా చెప్పమన్నానని ఆ రక్షకభటుడికి చెప్పు" అని ఆదేశించారు. ఇంకేముంది స్వామి వారి ఆదేశం తూ.చ. తప్పకుండా ఆచరించబడింది. "నిన్ను ఇంకొక్కసారి రేస్‌కోర్స్ వద్ద చూస్తే నీకు జైలే గతి" అని మందలించాడు పోలీసు. ఇక రేస్‌కోర్స్ జోలికి పోలేదు అతడు. **'శిక్ష' వేయని శిక్షణనిచ్చే తండ్రీ! మీ వాత్సల్యమెంతో, బిడ్డలను తీర్చిదిద్దే బాధ్యతా అంతే కదా!**

మఠంలో పని చేసుకుంటూ ఉండే దంపతులకు ఇద్దరు పిల్లలు, వీళ్ళు పని చేసుకుంటూ ఉంటే పిల్లలు ఆటల్లో, అల్లరిలో మునిగి తేలేవారు. ఒక్కోసారి శృతిమించి చేసే అల్లరితో ఇతరులకు ఇబ్బంది కలిగితే గట్టిగా మందలించేవారు తల్లిదండ్రులు. ఒకసారి అలాగే కోపంలో నా మాటలు అస్సలు వినవా – 'తొడపకట్టి' (చీపురు) అనడం, అదే సమయంలో అక్కడే ఉన్న స్వామివారి చెవిన ఈ మాటలు పడడం జరిగిపోయాయి. స్వామివారిని చూసి తలదించుకున్నాడు తండ్రి. "పాపకు ఏం పేరు పెట్టావు అని అడిగారు స్వామి – 'లక్ష్మి అని పెట్టాను పెరియవ' అన్నాడు అతడు. 'అది సాక్షాత్తు అమ్మవారి పేరు – అంత అందమైన పేరు పెట్టి ఇలా అంటున్నావు. చీపురంటే తక్కువగా భావిస్తున్నావా! చీపురును క్రమంగా వాడకపోతే రాజభవనమైనా కళను కోల్పోతుంది. పిల్లలపై పరుషంగా ఉండవద్దు. సహనాన్ని కోల్పోవద్దు. నువ్వు పెట్టిన పేరుతో పిలిస్తే నీ కుమార్తె మాత్రమే కాదు ఆ లక్ష్మీదేవి కూడా నీ వద్దకు వస్తుంది" అని సముదాయించారు. ఎంత చక్కని పాఠం మనందరికి. **తల్లిదండ్రులకు సహనం – పిల్లలను ప్రేమగా పిలవడంలో భగవంతుని మననం. స్వామీ! మీరిలా దారి చూపాలి, కుటుంబాలు మీ బాటన నడిచి వర్ధిల్లాలి.**

ఉన్నది అత్యాశ్రమంలోనే అయినా వారంత ఆశ్రితవత్సలుడు లేడంటే అతిశయోక్తి కాదేమో! చదువుకుని, ప్రతిభాశాలియైన ఒకతను స్వామివారి సహాయానికై అర్థించాడు. నేను సన్యాసిని, నేను నీకు ఏం చేయగలను అంటే స్వామివారే తనకు దిక్కని వేడుకున్నాడు. తమిళ, ఆంగ్లభాషలతోపాటు శుద్ధ సంస్కృతంలో ఒక్క రాత్రిలో పద్యకావ్యం వ్రాయగల సమర్థత ఉంది. స్వామివారి సిఫారసుతో బ్యాంకు ఉద్యోగం దొరికిందతనికి. సంవత్సరం గడిచాక ఒక భక్తుని





ఇంకా మనల్ని మనం ఎట్లా తీర్చిదిద్దుకోవాలి? మనం ఇంకా శక్తిని ఎట్లా పుంజుకోవాలి? పుంజుకొని, ఇంకా బాబా అనుగ్రహాన్ని మనం ఎట్లా పొందాలి? ఏనుగులది కూడా అరాయించుకునే శక్తి మనకెట్లా రావాలి? అదీ టాపిక్. మీలో అంత జీర్ణశక్తి ఉందా? నేను పెడతాను. పెడితే తినగలరా?

**భక్తుడు :** శక్తినిస్తే తింటాం.

**గురువుగారు :** ఊఁ!

**భక్తుడు :** శక్తినిస్తే తింటాం, గురువుగారూ!

**గురువుగారు :** ఆ శక్తినిచ్చే ప్రాసెస్సే. శక్తినిచ్చాను, ఆ శక్తిని అరాయించుకునే శక్తి ఉండొద్దా మళ్ళా మీకు! ఆకలి తీరడం వరకు తీరుతుంది. ఒక్క ముద్ద తిన్నా తీరుతుంది. దానికేం లేదు. దానివల్ల నష్టమేమీ లేదు. కానీ అది కాదు, ఇంకా తినాలి. ఇంకా పూర్తిగా అనుభవించాలి. ఎట్లా, ఏ రకంగా చేస్తే మనం పూర్తిగా తిన్నట్టు? కాబట్టి సత్సంగానికి అందుకు పోతున్నాము. మీరందుకే పోతున్నారు. మీకు తెలియకపోయినా మీరందుకే పోతున్నారు. ఊఁ! ఇదేం బిజినెస్ కాదు, ఏదో కష్టాలు తీరుతున్నాయి కనుక... నేను ఈ రోజు చెప్తున్నాను మీకు, మీ కష్టాలు నేనేమీ తీర్చను. వస్తారా, రారా నా దగ్గరకు? రారా మీరెవ్వరూ?

**భక్తులు :** వస్తాం సార్!

**గురువుగారు :** ఇంకేమైతే! కాబట్టి అది కాదు. మరీ అంతకు మిమ్మల్ని మీరు దిగజార్చుకోకండి. అంతమాత్రంచేత అడగొద్దని కాదు నా ఉద్దేశ్యం. అడగటం కూడా మన ప్రేమను వ్యక్తం చేసే రూపం, అడగండి. శృతి ఉంది. చిన్నప్పటి నుండి దాదాపు తనకేది అవసరం ఉందో, అవసరం రాకముందే నేనిస్తుంటాను, ఏదైనా సరే. దానికి ఏం అడగాలో తెలియదు. దానికి అవసరాలంటూ ఏం లేవు పాపం. నేనెప్పుడూ బజారుకు పోను, మార్కెట్టుకి పోను. ఏదో అడగాలి. చిన్నప్పుడైతే, డాడీ, నాకు ఆ బొమ్మ కావాలి అంటుంది. ఆ బొమ్మ తీసుకొనిపోతే ఆ బొమ్మతో ఆడుకోదు మళ్ళా! ఊరికే ఏదో అడగాలి డాడీని, డాడీ తీసివ్వాలి. ఆ అడగటం, తీసివ్వడంలో ఉండేటువంటి ఆ రియాక్షన్ ఉంది చూశావా, అది అవసరం కాదు. నేను మీరడుగుతుండేటప్పుడు అట్లాగే అనుకుంటాను, శృతి ఆ బొమ్మ అడిగినట్లు. నిజంగా మీకు అవసరమో, కాదో నాకు తెలియదు. ఏదో అడుగుతుంటారు. వీడొస్తాడు, ఉద్యోగం కావాలంటాడు. ఇస్తాను ఉద్యోగం. అది పారేస్తాడు, వెళ్ళిపోతుంటాడు. శృతి



బొమ్మ పారేసినట్టే. వాడి మీద నాకేమీ కోపం రాదు. ఇంకేంటయ్యా?

**భక్తుడు :** గురూజీ! ఎప్పుడూ మీతో ఇంత సంతోషంగా మా అనుభవాలు పంచుకోవాలని ఉంటుంది. ఎక్కువసార్లు పంచుకునే అవకాశం మాకు ఎలా వస్తుంది?

**గురువుగారు :** నేను చెప్తినే! ఎక్కువసార్లు పెడితే పంచుకోవడం కాదు, మీరు అరాయించుకోలేరు. ఆ అరాయించుకునే శక్తి కూడా మీకుండాలి. మనం సత్సంగానికి పోతున్నాము, మిగతావాళ్ళకంటే మనం ఏ రకంగా భిన్నంగా ఉన్నాము? మనం ఏమేమి చేస్తున్నాం జీవితంలో? ఏమేం చేయకూడదు? గురువుగారికి ఎట్లా ఉంటే ఇష్టం? ఆ రకంగా మనం నడుచుకుంటున్నామా, లేదా? ఊరికనే ఏదో కష్టం వచ్చినప్పుడుపోయి కష్టం అడగటం, ఏదో సత్సంగానికి రోజూ పోవడం, ఏదో పాఠం అప్పజెప్పినట్లుగా రొప్పి రొప్పి బాబా, బాబా అనడం... దాని పేరు 'భజన' అంటారు మీరు. వీటివల్ల ఏంటి ఉపయోగం? మనలో ఏం మార్పు వచ్చింది? ఇక్కడ నా టాలెంట్స్ ఏం పెరిగాయి? ఆ పెరిగేదానికి మనమేం చేస్తున్నాం?

**భక్తుడు :** మాకు ఎటువంటి టాలెంట్స్ లేవు కదా, సార్?

**గురువుగారు :** పెంచుకోవాలి.

**భక్తుడు :** ఏదైనా మీరే ఇవ్వాలి.

**గురువుగారు :** ఇస్తాను, నేనే ఇస్తాను. ఆ టాలెంట్స్ రప్పించుకునే ప్రయత్నం మీకే ఉండాలి. మీరే ఇవ్వాలి, అన్నీ ఇవ్వాలి... మళ్ళా మెట్టవేదాంతం. అన్నీ నేనే ఇస్తాను కానీ మనకు మాత్రం... ఫలానా వాళ్ళ విషయంలో మాత్రం... నాకు వాళ్ళే కావాలి... దానికి మాత్రం టాలెంట్ ఉంది మీకు. కాబట్టి అట్లా ఎంతవరకు మనం చేసుకుంటున్నామో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోండి. ఇంకా ఇంకా మీలో ఉండే టాలెంట్స్... మీలో ఉన్నాయి టాలెంట్స్. మీరనుకొంటున్నారు, మాకేమీ లేవనుకుంటున్నారు మీరు. మీకు వ్యక్తం కావడం లేదు. ఇక్కడికొచ్చింది ఎందుకంటే 'టాలెంట్స్' (అడ్డాలు) పోగొట్టుకోవడానికి. ఆఁ, నాకింకా ఏం పోలేదు, నాకింకా చెడ్డ ఆలోచనలు వస్తున్నాయి, నేను బాబా దగ్గరకు రావడం కరెక్టా, నేను సత్సంగానికి రావడం కరెక్టా? అని ఏమీ అనుకోకండి. చెడూ లేదు, మంచీ లేదు బాబా దృష్టిలో. నిజానికి చెప్పాలంటే మీరే క్వాలిఫైడ్ బాబా దగ్గరకు రావడానికి. హాస్పిటల్‌కి వెళ్ళడానికి ఎవర్రా క్వాలిఫైడ్?

**భక్తుడు :** రోగం వచ్చినవాళ్ళు.





పంచుకోవలసి ఉన్నా, వారి బహుముఖ కరుణాస్వరూప కమనీయ ఘట్టాలను ఒక్కసారైనా తలచుకోకుండా ఉండటం సమంజసం కాదనిపించింది. 'మానవత్వాన్ని మించింది కాదు జ్ఞానం' అంటారు పూజ్య శ్రీబాబూజీ! ఎందరో మేధావులకే అందనంత జ్ఞానశిఖరాల నధిరోహించిన స్వామివారు అత్యంత సాధారణ మానవ అవసరాలకు, ఈప్సితాలకు తల్లిలా, తండ్రిలా స్పందించడం చూస్తే – 'జ్ఞానం' కంటే మనిషిగా ఎదుటివారి కష్ట, సుఖాలకు ప్రతిస్పందించి, ప్రగతికై తోడ్పడడమే మహాత్ముని నిజ నైజమని స్పష్టమవుతుంది.

కాలక్రమానుగతంగా స్వామి వారి బాల్యం నుండి జరిగిన ఎన్నో సంఘటనలను పంచుకుంటూ సాగిన 'గురుకృపాలహరి'లో స్వామివారితో భక్తుల అనుభవాలను అంతగా పంచుకోలేదు. సాంఘిక మాధ్యమాల ద్వారా పరివ్యాప్తమై భక్తుల జీవితాలలో అభయసుమాలను పూయిస్తున్న ఆ లీలా విశేషాలెన్నో! వారి మానవతా వనంలో విరబూసిన కొన్ని పుష్పాలు మీ చెంతకు..

తమిళనాడులోని ఒక పాఠశాలలో విడిది చేసి ఉన్నారు స్వామి. ఒక పండు ముదుసలి, వంద సంవత్సరాల పైనే ఉంటాయి. స్వామి వారి దర్శనానికై 'శంకరా! నిన్ను దర్శించుకోలేనా! ఉండలేనయ్యా' అంటూ పరుగెత్తి వచ్చింది. ఏదో ముఖ్యమైన విషయంగా స్వామివారు చర్చిస్తున్నారు కొందరితో. ఈ పాట్టి (పెద్దావిడ) విషయం తెలిసిందో లేదో ఒక్క ఉదుటన బయటకు వచ్చారు స్వామి. "శంకరా! వచ్చావా నా కోసం' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది ఆ వృద్ధ అంబిక. "అయ్యో! నాకు కనబడడం లేదే!" అంటూ గద్గదమైన ఆ తల్లి మాటలకు కరిగి సూర్యుని వెలుగులలో అటూ, ఇటూ తిరుగుతూ అన్ని వైపుల నుండి దర్శనమిచ్చారు స్వామి. అర్ధశతాబ్దం తర్వాత తల్లి మహాలక్ష్మమ్మగారి తర్వాత మరలా ఆ తల్లి వారి చేతులు పట్టుకు ఏడ్చింది, తనువు చాలించేందుకు ఆనతి నివ్వమని వేడుకుంది. 'సమయం వచ్చినప్పుడు నేనే నిన్ను తీసుకుంటాను. అప్పటి వరకు చంద్రమౌళీశ్వరుని స్మరణలో గడపమని" అమృతంలా పలికారు స్వామి, **వారు పీఠాధిపతి – నిజమే వారు భక్త పరాధీన ప్రేమాకృతి.**

స్వామివారి 'తండ్రి' పాత్ర చాలా హృద్యంగా ఉంటుంది. ఒక పెద్దాయన స్వామివారి దర్శనానికై వచ్చి దిగాలుగా ఉన్నాడు. కొడుకుది మంచి ఉద్యోగమే, చక్కటి జీతమే! కానీ నిత్యం డబ్బుకై ఇబ్బందీ, ఆరా తీస్తే గుర్రపు పందేలకు అలవాటు పడ్డాడని తెలిసింది. ఒక్కోసారి ఆఫీసు డబ్బు కూడా వాడేస్తే పాపం ఈ తండ్రి ఎవరికీ తెలియకుండా కడుతుంటాడు. దాంతో సంసారం కూడా సరిగా లేదు. మరికొన్ని వివరాలడిగి అనునయించి ఇంటికి పంపారు స్వామి పెద్దాయనను. అతను పని చేసే ఆఫీసులోని సహోద్యోగిని ఒకరిని పిలుచుకు రమ్మని పురమాయించారు అంతేవాసిని.



# గురుకృపాలహరి

"బుద్ధిగల్గిన మనిషి, సిద్ధికై సంకల్పించడాయే!
అనుక్షణము చింతలను గొని, 'ఆనంద' రూపునికై చింతించడాయే!
కరకు మనముల కరిగించ అనుగ్రహపూర్ణులు ఆవశ్యకమాయే!
దైవమే గురువై ధరను శతకోటి తేజముల ప్రభవించెనాయే!

రామాయణ మహాకావ్యంలో రాక్షసుడైన మారీచుడు – తన స్నేహితుడైన రావణునితో చెపుతాడు – "రామో విగ్రహవాన్ ధర్మః" – రాముడు మూర్తీభవించిన ధర్మము అంటూ ! రాక్షసుడైన మారీచునికి రాముని ఆచరణాత్మక జీవితం 'అర్థ'మయ్యింది, పర్యవసానం అసురుడైనా 'అసలైన' సత్యం వ్యక్తమయ్యింది. రామచంద్రుని వంటి ప్రభువులను దర్శించుకునే అవకాశం ఈనాటికీ మానవజాతికి లభిస్తూనే ఉంది, సద్గురుచంద్రుల రూపంలో.. అసురుడైన మారీచునికి అవగతమయ్యింది రామచంద్రుని గాంచి. 'అసురభావాల' మానవునికే అవగతం కావడం లేదు, సద్గురుచంద్రుల జీవితాచరణ చూచి.. "మనిషి దైవంగా ఎదగడం బాబా మతం" అంటారు మా గురుదేవులు శ్రీబాబూజీ. మనిషిగా జీవించడానికి జరిగే ఈ ప్రయత్నమే ఎంతో ఒడిదుడుకులకు లోనవుతుంటే ఇక 'దైవంగా' ఎదగడమెలా అన్నదే కదా సందేహం. ఇదిగో చుక్కానిలా వెలుగుతున్నారు పరమాచార్య స్వామివంటి మహాత్ములు, శ్రీబాబూజీ వంటి గురుస్వరూపులు.

అవతార పురుషులైన ఆ సద్గురుచంద్రులలా మనమూ జీవించగలమా! ధర్మ, అర్థ, కామ, మోక్ష పురుషార్థాలను మనమూ సాధించుకోగలమా! అంటే 'తప్పకుండా' అనే సమాధానమే మనకు ఎదురవుతుంది. జీవిత సాఫల్యమనే రథానికి మానవ ప్రయత్నమూ, గురుఅనుగ్రహము అనే రెండు ఇరుసులు అత్యావశ్యకమే! సంతపురుషుల 'సత్య'చరిత్రలు మానవజాతి తనను తాను సరి 'దిద్దు'కుంటూ, సమున్నతమైన 'దివ్యత్వాన్ని' చేరడానికి సరియైన వెలుగుదివ్వెలని గుర్తించాలి. శతాయుష్కులై సజ్జన హృదయ పీఠాధిపతిగా అన్వేషకుల మనోసీమల నేలిన ఆ మహితాత్ముని గురించి 'దశాబ్ది' కాలంగా 'గురుకృప'తో పంచుకోవడం కేవలం సద్గురుచంద్రుల ఆశీఃఫలమే! పది వసంతాలు ఇలా పూర్తయ్యాయో లేదో అదే సమయంలో శంకరుల పరంపరలో 71వ పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీసత్య'చంద్రశేఖరేంద్ర'సరస్వతీ స్వామివారు వేంచేయడం ఒక చక్కని అనుభూతిగా మిగిలి పోనుంది. నిజానికి పరమాచార్యుల మానవరూపం నుండి దివ్య బృందావన స్వరూపం గురించి





**గురువుగారు :** రోగం వచ్చినవాళ్ళు. హెల్తీగా ఉంటే ఇంక నా దగ్గరకు రావడమెందుకు మీరు? మీకు రకరకాల రోగాలు ఉన్నాయి కనుకనే వచ్చారు. ఇదొక పెద్ద హాస్పిటల్. మనలో లోపాలున్నాయి, మనలో బలహీనతలున్నాయి, మనలో చెడు ఉంది. దాన్ని పోగొట్టుకోవడానికే బాబా దగ్గరకొస్తాం. బాబా ఉండేదే అందుకు! అంతేగానీ, మంచివాళ్ళయితే రండి, చెడ్డవాళ్ళయితే పొండి అని చెప్పడానికి కాదు. మంచివాళ్ళకు ఆయన చేసేదేంటట? ఒకసారి రమణమహర్షి దగ్గరికి ఒకామె వచ్చింది. వచ్చి కూర్చొని కాసేపు మాట్లాడుతూ ఉంది. రమణ మహర్షి ఏదో మాట్లాడుతూ ఉన్నారు. ఏదో వీడిలాగానే మెట్టవేదాంతం చెప్పింది. "భగవాన్! నాకింకేమీ కోరికలు లేవు, ఆ ముక్తి అంటారే ఏదో, అది ఇచ్చేస్తే నాకంతకంటే ఇంకేమీ లేదు" అంది. ఆయన, "సరే, ఊఁ, సరే" అన్నారు. ఆమె కాసేపు కూర్చొని మళ్ళా అడిగింది. అడిగేసి, ఆమె వెళ్ళిపోయింది. ఆమె అటు హాలు దాటగానే ఆయన పొట్టపట్టుకొని పకాపకా నవ్వడం మొదలుపెట్టారు సోఫా మీద దొర్లుతూ. బిగపట్టుకొని ఉన్నారాయన, ఆమె ఎప్పుడెప్పుడు వెళ్ళిపోతుందా అని! ఎందుకు భగవాన్ నవ్వుతున్నారు అనంటే, "ఆమె మాటలకులే!" అన్నారు. "ఆమె మాటల్లో తప్పేముంది? మేమందరం దానికే కదా వచ్చింది, మా అందరి తరపున ఆమె అడిగినట్టుగా అడిగింది, మాక్కూడా అదే పరిస్థితి" అన్నారు వాళ్ళు. అంటే ఆయన అన్నారు... "నాకింక ఏమీ కోరికలు లేవు అంటే మిగిలేదే ముక్తి. ఇక నేనిచ్చేదేమిటి?" అన్నారు.

**భక్తుడు :** సార్! మేము బాబా సేవ చేయడమనేది మీకు ఇష్టమట కదా సార్. అట్లాంటప్పుడు మీ గురించి కూడా పట్టించుకోనవసరం లేదా? అంటే బాబూజీ, బాబూజీ అనడం అవసరం లేదా? ఒట్టి బాబా అంటే చాలా?

**గురువుగారు :** బాబా అంటే చాలు. ఎందుకంటే నాకిష్టమైనది అది కనుక.

**భక్తుడు :** బాబా సేవ చేసుకుంటే చాలు.

**గురువుగారు :** బాబా సేవ చేసుకొని, బాబా ఫోటో పెట్టుకొని, మీరు బాబాను పూజ చేసుకుంటే చాలు. నాకిష్టమైనదది. మీరు అట్లా చేసుకుంటే నాతో కాంటాక్ట్ ఉంటుందా, లేదా అని అనుకోవద్దు. మీరట్లా ఉంటేనే నాతో కాంటాక్ట్ ఉంటుంది.

**భక్తుడు :** కానీ మీరు కదలాడే దైవం కదా సార్! బాబాతో డైరెక్ట్‌గా మాట్లాడేటంత నాలెడ్జ్ మాకు లేదు సార్!



**గురువుగారు :** ఈ కదలాడే దైవమే చెప్తోంది... ఈ కదలాడే దైవం ఏం చెప్తుందనంటే, ఎప్పటికీ కదలకుండా ఉండే దైవాన్ని పట్టుకోమని. కదలాడే దైవాన్ని ఎందుకు పట్టుకోవడం? కదిలితే ఎప్పుడో ఒకప్పుడు వెళ్తుందది. కదలకుండా ఉండే దైవాన్ని పట్టుకోమని ఈ కదలాడే దైవమే చెప్తోంది.

**భక్తుడు :** కానీ మా ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి సార్ మీరు.

**గురువుగారు :** ఇస్తాను. సమాధానం ఎందుకివ్వను? రెండూ కావాలి. ఈ కదలాడే దైవమే చెప్తోంది ఇట్లా ఉండండి అని.

**భక్తుడు :** కానీ గురువు తర్వాతే కదా సార్ దైవం వస్తుంది?

**గురువుగారు :** అదే చెప్తున్నాను. బాబానే మనకందరికీ గురువు.

**భక్తుడు :** మాకు మీరే కదా సార్ గురువు!

**గురువుగారు :** పోనీ మీరు అలాగే అనుకోండి, తప్పు లేదు. కానీ నేనే చెప్తున్నాను... ఒకవేళ నన్ను గురువు అనుకుంటే, నేనే చెప్తున్నాను... పోనీ మీ మాటకు సరే అనుకుందాం, మాట సామెతకి. నేనే గురువుననుకొంటే, నేనే చెప్తున్నాను... “బాబాను గట్టిగా పట్టుకోండి”.

**భక్తుడు :** చాలా సార్?

**గురువుగారు :** చాలు.

**భక్తుడు :** పట్టుకోవడమనేది ఎలా సార్?

**గురువుగారు :** ఇప్పుడు నేను చెప్పానే, అదే. ప్రేమ! మీరు నా దగ్గరకొచ్చినా మీరు పట్టుకొనేది ఆయన్నే, నన్ను కాదు. తెలిసిందా? నేనిట్లా చెయ్యిచ్చినట్టే ఇస్తాను. ఇచ్చేది మాత్రం బాబా కాలే! అది మిమ్మల్ని ఏమార్చడం, అంతకంటే ఇంకేమీ లేదు. మీరు పట్టుకొనే టైంకి అందేది మాత్రం బాబా కాళ్ళే!

**భక్తుడు :** కానీ ఆ శక్తినైనా మీరివ్వాలి కదా సార్, మాకందరికీ.

**గురువుగారు : నేను ఇస్తాను. ఇస్తాను, నేనే ఇస్తాను. మీరన్నట్టుగా పోనీ, మాకు బాబా అంటే కరెక్ట్‌గా తెలీదు, మేము మీ దగ్గరకే వస్తామంటే, రండి. కానీ నేనే చెప్తున్నాను... మీరు పట్టుకోవాల్సింది., నేను పట్టించేది బాబా కాళ్ళే! ఆయన పథమే ఇది. నాలాంటోళ్ళు వందలమంది వస్తారు, వేలమంది వస్తారు, పోతారు. ఎప్పటికీ నిలబడేది ఆయనే. ఎన్ని వచ్చినా ఎన్ని చేయకున్నా కదలకుండా ఉండే**







**దైవం ఆయన. ఆయన్ని పట్టుకోండి. దాన్ని గురించి ఎవర్ని పట్టుకోవాలి, ఏంటి అని మీకేమీ ఆలోచన వద్దు. అది ఎట్లా పట్టించాలో నాకు తెలుసు, నేను పట్టిస్తాను. మీరిప్పుడు ఎలా పట్టుకోవాలనుకుంటే అలా పట్టుకోండి.**

**భక్తుడు :** మాకు మీరు తప్ప ఇంకెవరూ లేరు సార్. ఎవ్వర్నీ పట్టుకోలేము కూడా.

**గురువుగారు :** ఇంకేంటయ్యా?

**భక్తుడు :** మీకు నచ్చే విధంగా ఉండాలన్నారు. ఎలా సార్?

**గురువుగారు :** నేను చెప్పానుగా ఇప్పుడు. నేను చెప్పిందదే. నిత్యజీవితంలో, మిగతా వాళ్ళకంటే మనమెట్లా భిన్నంగా ఉన్నాము? భిన్నంగా అనంటే వరస్ట్‌గా కాదు, బెటర్‌గా. అది ఎటూ ఉన్నాం కదా సార్ మేము అనంటారు. మిగతా వాళ్ళందరూ బాగున్నారు సార్, మేము బాగలేము... అట్లా కాదు. నామీద మీకుండేటువంటి ప్రేమ మీకు ఆ అనుభవాన్నివ్వాలి. అప్పుడు నాకింకా సంతోషం. ఎవరినన్నా ద్వేషిస్తున్నామా?... ఎవరినన్నా ప్రక్కవాళ్ళని ద్వేషిస్తే నాకిష్టం ఉండదు. ఎవరి మీదన్నా బ్యాడ్‌గా రోజూ మాట్లాడుతున్నామా? వాడిట్లా, వీడిట్లా, వీడు వెధవ... అసలు గురువుగారు మంచివారే కానీ గురువుగారి ప్రక్కన ఇద్దరు ముగ్గురు చేరున్నారే, వాళ్ళు... అని ఏమన్నా అంటున్నామా?

**భక్తుడు :** గురువుగారూ! అలా ఎంతనుకున్నా ఫస్ట్‌డే అట్లా అనుకుంటాము. కానీ సెకండ్‌డేకి మళ్ళీ అంతా నార్మల్ అయిపోవడం జరుగుతుంటుంది.

**గురువుగారు :** అయిపోకుండా ఉండాలి.

**భక్తుడు :** అది ఆపడమెలా?

**గురువుగారు :** ఇదే, మనం మళ్ళా మళ్ళా గుర్తుపెట్టుకోవడం. మళ్ళా అది వచ్చినప్పుడంతా... మనకు అది అలవాటు కనుక వస్తుంది. వచ్చినప్పుడు, ఇది గురువుగారికి ఇష్టం లేదట మాట్లాడటం, మనమెందుకు మాట్లాడాలి? దీనివల్ల ఏమన్నా ఉపయోగముందా? కానీ మనకు తెలియకుండా, మన మనసుకు ఇట్లా ఆలోచనలు వస్తున్నాయి, మన మనసు మీద మనకు నిగ్రహం లేదు. నిగ్రహం సంపాదించుకోవడానికోసంగా ఏం చేయాలి? నాకు గురువుగారి పట్ల ఎంతో ప్రేమ ఉంది, నేను వ్యక్తం చేయలేకపోతున్నాను. వ్యక్తం చేసేటప్పటికి నాకు ఈ బలహీనతలన్నీ అడ్డం వస్తున్నాయి, పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి. వీటిని ఎట్లా పోగొట్టుకోవాలి? కాబట్టి మనసు మీద నిగ్రహం సంపాదించుకోవడానికి ప్రయత్నం చేయండి.

**– గురువుగారి అనుగ్రహభాషణల నుండి**

**(మిగతా తరువాయి సంచికలో)**